Published from Kakinada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



2 సినిమా డైలాగ్స్ థియేటర్ వరకే బాగుంటాయి
- ఎవరైనా నిబంధనలు పాటించాల్సిందే: పవన్ కల్యాణ్

కాకినాడ KAKINADA

సంపుటి:01 | సంచిక:145 | శనివారం | జూన్ 21, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.145 | Saturday | 21 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# ఓ బడ్డీ కొట్టు...ఓ కారు...

# ఓ ప్రేమ కథ...

కాకి బంగారం కోసం పెద
కాకానిలో పెద్ద హంగామా
చేసినా...
కాకి బంగారం కోసం
గావు కేకలు వేస్తుంటే...

అమ్మవారి పీఠం లో కనపడక
పోయే అసలు రంగు..
కారులో
షికారు కోసం...
కూస్తున్న
కారు కూతలు
వింటే...



వీరి కాపురాలే వీధిలో ఉన్నా...
అందరిని వీధిన పడేస్తుంటే...
వీరే గానకోకిలలు..మిగిలిన వారంతా ....?
పైన చెల్లి.. లోన చెలి...అందుకు అందరిని లొల్లి చేస్తుంటే..
కారు ప్రయాణం కొందరికి కొన్ని రోజులే... ఈ కాకి ప్రయాణం
ఇంకెన్ని రోజులో మరి...
బజారు బడ్డీ కొట్టు బ్రతకు ఓ నటన...
అందుకే అందరి బ్రతుకులు రోడ్డుకు లాగాలని ఆరాట
పడుతుంటే...
ఆ రవి హస్త మించిన ఈ రవి ప్రకాశిస్తూనే ఉంటాడట..
పట్టు చీరకు ఇంకెన్ని పాడు పనులు చేస్తారో నని...
వీరు ఇల్లు చూస్తే చస్తారు... అందరి ఇల్లపై అబద్ధపు కూతలు
కూస్తుంటే...
మాంత్రికుడు మామిడి కాయల రహస్యం మొత్తం బట్టబయలు
అయితే...
బజారు బడ్డీ కొట్టు బాగోతం బైటకి వస్తే...



ఏలూరు
రోడ్ టూ తక్కెళ్ల
పూడి వయా
గుంటూరు
కాకి బంగారం.. కాకి నలుపుతో
కబుర్లు...
ఈ ఇద్దరి కబుర్లే కంపు కంపు... అందరిని కంపు కంపు అంటుంటే...

కాసులివ్వలేదని కాకి బంగారం కథ బైటకి
రాబోతుంటే...
ఈ రంగురాళ్ల జీవితానికి ఇంకెన్ని రోజులో
మరి...
ఆ రంగులు..ఈ చెంగుల వెనుక ఉన్న చిల్లర
కథలు ఒక్కొక్కటిగా బైటికి వస్తే...
ఊరంతా ఒకదారి అయితే ఉ..పాడు దారి
ఇంకొకటి అయితే....
వీడి ముసుగు తీస్తే అంతా మోసం...
అందరిని ముసుగేసి కొట్టాలని కారు కూతలు
కూస్తుంటే...
బెజ్జన్న పేట గ్యాంగ్ తో బడ్డీ కొట్టుకు బోలెడు
లింకులున్నా యంటుంటే...
వీడి కుటుంబ కథా చిత్రమంతా విచిత్రం...
అందరి కుటుంబాల్లో విచిత్రాలు ఉన్నాయని వెర్రి
కూతలు కూస్తుంటే...
బడ్డీ కొట్టు మాటున సాగుతున్న రహస్యమేమిటో..
కారు.. కాకి బంగారం కథ వెనుక ఉన్న అసలు
కథ ఏమిటో...

త్వరలో మీ ప్రజాభూమి లో పూర్తి కథనం.

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

**నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు**
**విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు**
**యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు**
**వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 21 జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు."ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం



చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోసేదెవరు...

అక్రమమని తెలిసి అను మతులు ఇవ్వడం వెనుక అంతర్య మేమిటీ...

ప్లానింగ్ సెక్రటరీ లు చక్కగా ప్లానింగ్ చేస్తున్న దేమిటీ...
పైసలకోసమా..ప్రజా ప్రయోజనాల కోసమా..
బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు ఉండేది బాధ్యత
కోసమా...భారీగా దండుకోవడానికా...
బిల్డర్ లే బ్రోకర్ లుగా ఒకవైపుమారుతుంటే...
బ్రోకర్ భార్గవ్ లాంటి వాళ్లే
బిల్డింగ్స్ కు ప్లాన్
లిప్పిస్తుంటే...

Vijayawada Municipal Corporation

ఏసీపీ, డీసీపీ స్థాయి
అధికారులు ఏమి చేస్తున్నట్లు...
దోచుకున్నది దాచుకోవడమన్నది నిజమే
అంటారా...
64 వార్డుల్లో జరుగుతున్న నిర్మాణాలెన్ని..వాటికి ప్లాన్ లెన్ని ..
ఒక్కో నిర్మాణం కు లక్ష రుసుము చెల్లించిన ...
కార్పొరేషన్ ఆదాయంకు గండి కొట్టే దెంత...
కోట్లల్లో చలానాలు చెల్లిస్తే కార్పొరేషన్ ఖజానా నిండదా...
కార్పొరేషన్ ఖజానా నుండి జీతాలు తీసుకుంటూ...
లంచాల కోసం లాలూచీ పనులు చేస్తుంటే...
సిటీ ప్లానర్ చల్లగా ఏసీ లో కూర్చుంటే...
చతికల బడుతున్న చలానుల సంగతేంటి...
వినపడని వాయిస్..కనపడని ఎడిటర్ కు ఇచ్చే మామూళ్లు ఎంత...?
ప్రజలకోసమే వాయిస్ ఉంటే పందికొక్కులా మంది సొమ్ము దోచుకోవడానికి దారి చూపిచేదెవరు...?
నాటి గంధం ప్రసాద్ కు అండగా ఉన్న ఆ వాయిస్ లదే హవ్వా సాగుతుంటే...
వైసీపీ కార్పరేటర్ లకే కార్పొరేషన్ దాసోహం అంటుంటే...
ప్రథమ పౌరురాలిపై పుకార్లు షికార్లు చేస్తుంటే...
పట్టణ ప్రణాళిక విభాగంలో ఎన్నో పొరపాట్లు జరుగుతుంటే..
విజిలెన్స్ నివేదికలే నిగ్గు తేల్చినా ...
కమిషనర్ కళ్ళకు గంతలు కడుతుంటే...
అక్రమ నిర్మాణాలకోసం అక్షరాలు రాని వాడు జర్నలిస్టులవుతుంటే...
అక్రమ బిల్డింగ్ ల వాటాల కోసం అరెస్ట్ లదాకా వచ్చి ఆగుతుంటే...
వాటాల కోసం తన్నుకుని ఖాఖీల కాడికి వెళ్తుంటే...
ఈ అవినీతి ఇంకెంతమంది నీతి లేని వారిని పరిచయం చేస్తుందో...
అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం జరుగుతుందా...
ఈ కార్పొరేషన్ లో అవినీతి కంపు కడిగేవారెవరో...

పూర్తి వివరాలు వచ్చే సంచిక లో.

# వైయస్ జగన్‌ను లేకుండా చేయాలని కూటమి కుట్ర

- దీనిలో భాగంగానే బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలు
- పల్నాడులో వైయస్ జగన్ పర్యటన విజయవంతం
- పోలీసులతో పన్నిన కుట్రలు ఫలించలేదు
- జగన్‌కు జనంలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారు
- కూటమి పాలనపై తీవ్రమవుతున్న ఆగ్రహంకు భయపడుతున్నారు

మాజీ మంత్రి విడదల రజిని



2

# విశాఖలో గిరిజన విద్యార్థుల యోగసాధన

## - 108 మినిట్స్
## - 108 సూర్య నమస్కారాలు



ప్రజాభూమిప్రతినిధి,విశాఖ

విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజి నీ రింగ్ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 25,000ల మంది గిరిజన విద్యార్థులతో 108 నిమిషాల పాటు 108 సూర్య నమస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ యాదవ్, సంధ్యారాణితో పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా గురువు పిల్లలతో ఆసనాలు వేయించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు.

మిగతా 2లో

ప్రజాభూమి

### ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా..

న్యూఢిల్లీ: అమెరికా పర్యటనకు రావాలంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని, ఒడిశా పర్యటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒడిశాలో పర్యటించిన ఆయన, జగన్నాథుని భూమికి రావడం తనకెంతో ముఖ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బీహార్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ, మధ్యాహ్నం ఒడిశా చేరుకుని రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొన్నారు.జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేసి, వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారని, విందులో పాల్గొని చర్చించుకుందామని చెప్పారని అన్నారు."జగన్నాథుని క్షేత్రానికి వచ్చేందుకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని నేను వినమ్రంగా తిరస్క రించాను" అని మోదీ బహిరంగ సభలో వెల్లడించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ తొలి ఏడాది పాలనను ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. "ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది. పూరీ జగన్నాథ ఆలయానికి చెందిన నాలుగు ద్వారాలను, రత్న భండార్‌ను తిరిగి తెరిపించింది" అని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## 2022 నుంచి యుద్ధం.. దివాళాకు రష్యా సిద్ధం





ఉక్రెయిన్ తో సుమారు మూడేళ్లుగా అవిరాంగంగా యుద్ధం చేస్తున్న రష్యా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందా.. అటు పెద్ద ఎత్తున సైన్యాన్ని కోల్పోతున్న రష్యా.. ఇటు ఆర్థికంగానూ మాంద్యవైపు పయనిస్తుందా.. అంటే అవుననే అంటున్నారు ఆ దేశ వాణిజ్య మంత్రి. ప్రస్తుతం రష్యాలో కాయగూరల నుంచి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని తెలుస్తోంది. అవును... రష్యా ఆర్థిక వ్యవస్థ సంక్షోభపు అంచుల్లోకి చేరుకుంది. 2022 నుండి ఉక్రెయిన్ పై విరుచుకు పడుతోన్న రష్యా.. ఆర్థిక వ్యవస్థ గడ్డు పరిస్థితుల్లో ఉందని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన రష్యా వాణిజ్యశాఖ మంత్రి మాక్సిమ్ రెషెత్నికోవ్.. దేశ ఆర్థిక వ్యవస్థపై ఆందోళన వ్యక్తం చేశారు.. తమ దేశం మాంద్యం అంచున ఉందని వెల్లడించారు.రష్యాకు పెట్టుబడులను ఆకర్షించడంలో భాగంగా సెయింట్ పీటర్స్ బర్గ్ లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఆర్థిక వేదిక సదస్సులో ప్రసంగించిన ఆయన.. ప్రస్తుత వాణిజ్యం, సూచీలను బట్టి చూస్తే తాము మాంద్యం అంచుల్లో ఉన్నట్లు కనిపిస్తోందని అన్నారు. అయితే.. మాంద్యంలోకి జారుకుంటామా లేదా అన్నది ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉక్రెయిన్ పై 2022లో మొదలుపెట్టిన యుద్ధం సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. ఈ క్రమంలోనే కొన్ని దేశాలు ఆంక్షలు విధించడం క్రెమ్లిన్ ఆర్థిక కష్టాలకు కారణమైంది. మరోవైపు సైన్యానికి భారీస్థాయిలో ఖర్చు చేస్తుండటం ఆర్థికవృద్ధిపై ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో 2025 మొదటి త్రైమాసికంలో రష్యా ఆర్థిక వృద్ధి 1.4%కి పడిపోయింది.ఇది 2024లో 4.5% ఉండగా.. 2021లో 4.3% గా ఉంది. అయితే... ఉక్రెయిన్ యుద్ధంపై విధించిన పాశ్చాత్య ఆంక్షల కారణంగా ఈ ఘోర పతనం (1.4%)ఏర్పడిందని చెబుతున్నారు. ఇది అధిక వ్యయంతో పాటుగా రష్యా ఆర్థిక సంక్షోభానికి దారితీసిందని చెబుతూ.. 2025 నాటికి రష్యా రక్షణ వ్యయం దాని జీడీపీలో 8% మించిపోతుందని అంచనా వేస్తున్నారు. ఉక్రెయిన్ తో యుద్ధం కారణంగా.. 2023 నుంచి రష్యా తన రక్షణ వ్యయాన్ని భారీగా పెంచేస్తోంది. ఈ క్రమంలో.. 2025లో రష్యన్ పార్లమెంట్ రూ.10 లక్షల 67 వేల కోట్ల రక్షణ బడ్జెట్ ను ఆమోదించింది. ఇలా బడ్జెట్ లో ఎక్కువ భాగం రక్షణ రంగానికి ఖర్చు చేస్తుండటంతో.. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలకు డబ్బు ఇబ్బందవుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని చెబుతున్నారు. ఇందులో భాగంగా.. దేశంలో.. ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, ఇతర కూరగాయలు, కోడి గుడ్ల ధరలు విపరీతంగా పెరిగాయని అంటున్నారు. ఈ తాజా పరిణామాల నేపథ్యంలో చాలా మంది పౌరులు దేశం విడిచి వెళ్లిపోతున్నారనేది ఆందోళనగా మారింది!

# వైయస్ జగన్‌ను లేకుండా చేయాలని కూటమి కుట్ర

ప్రజాభూమి ప్రతినిధి,చిలకలూరిపేట :

మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను లేకుండా చేయాలనే కుట్రకు కూటమి ప్రభుత్వం తెగబడుతోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకూ వైయస్ జగన్‌కు పెరుగుతున్న ఆదరణ, కూటమి పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహంను చూసి భయంతో రాజకీయంగా ఆయన ఉనికినే లేకుండా చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే టీడీపీ సీనియర్ నాయకుడు బుచ్చయ్యచౌదరి ఎటువంటి దారుణమైన వ్యాఖ్యలు చేశాడో మొత్తం రాష్ట్ర ప్రజలంతా చూశారని అన్నారు. ఈ వ్యాఖ్యలను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఇంకా ఆమె ఎమన్నారంటే...ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు ఏకంగా మాజీ సీఎం వైయస్ జగన్‌ను భూస్థాపితం చేస్తానంటూ మాట్లాడారు.

ఆయన పార్టీలోని మరో టీడీపీ సీనియర్ నేత బుచ్చయ్యచౌదరి విచక్షణ మరిచి వైయస్ జగన్‌కు హాని కలిగిస్తామనే రీతిలో దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఇవన్నీ చూస్తుంటే టీడీపీ తెర వెనుక ఏదో కుట్ర చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయి. ప్రజాధరణకు పల్నాడు పర్యటనే సాక్ష్యంపల్నాడు జిల్లాలో వైయస్ జగన్ పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు ఎంత ప్రయత్నించినా ప్రజలు మాత్రం ఆయనను అక్కున చేర్చుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కూటమి ప్రభుత్వం వైయస్ఆర్‌సీపీకి చెందిన నాయకుడు నాగమల్లేశ్వరరావును పోలీసుల ద్వారా తీవ్రంగా వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు.

ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వైయస్ జగన్ వస్తున్న నేపథ్యంలో మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని మోహరించి, ఆయన పర్యాటనను విఫలం చేయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం వ్యవహరించింది. ఈ పర్యటనకు వాహనాలను అందించకూడదని ట్రావెల్ ఏజెన్సీలను బెదిరించారు, పెట్రోల్ బంకేలు, హోటళ్ళను బలవంతంగా మూసివేయించారు. అయినా కూడా ప్రజలు పెద్ద ఎత్తున వైయస్ జగన్‌ను చూసేందుకు తరలివచ్చారు. వైయస్ జగన్‌కు అడుగడుగునా స్వాగతం పలుకుతూ రోడ్లపై పోటెత్తారు.

వైయస్ జగన్ అంటేనే దేశంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన నాయ కుడు. ఈ కూటమి ప్రభుత్వ మోసాన్ని గుర్తించామంటూ వైయస్ జగన్‌కు ప్రజలు తమ మద్దతును ప్రకటించారు. చనిపోయిన వారిపైనా రాజకీయమా?వైయస్ జగన్ పర్యటనలో దురదృష్టవశాత్తు ఇరువురు చనిపోతే, దానిని కూడా వివాదంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నించింది. వైయస్ జగన్ కాన్వాయి వాహనం తగిలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయారంటూ ఒక తప్పుడు ప్రచారం చేశారు. అలాగే సత్తెనపల్లిలో ఒక యువకుడు సొమ్మసిల్లి పడిపోయాడు, అతడిని ఆసుపత్రికి తరలించే సరికే అతడు చనిపోయాడు. ఈ ఘటనలు గురించి తెలియగానే వైయస్ఆర్‌సీపీ నేతలు వారి కుటుంబసభ్యులను పరామర్శించడం, ఆ కుటుంబాలకు ఆర్థిక సాయంను అందచేయడం కూడా జరిగింది.

ఆ కుటుంబాల పట్ల మా బాధ్యతను ఎక్కడా మరిచిపోలేదు. చివరికి వారి అంత్యక్రియల్లో కూడా పార్టీ నేతలు ఎంతో బాధతో పాల్గొని, ఆ కుటుంబాలను ఓదార్చడం జరిగింది. అమాయకుల ప్రాణాలను బలికొన్నది చంద్రబాబు కాదా?చంద్రబాబు గతంలో సీఎంగా ఉండి, గోదావరి పుష్కరాల సందర్భంగా తన ప్రచారయావతో 29 మందిని బలితీసుకున్నారు. ఇరుకుసందుల్లో సభలను పెట్టి, జనాలను ఎక్కువగా చూపాలనే ప్రయత్నంలో భాగంగా కందుకూరిలో ఎనిమిది మందిని పొట్టనపెట్టుకున్నారు.

అలాగే గుంటూరులో టీడీపీ తరుపున చీరెల పంపిణీ పేరుతో మహిళలకు ఆశచూపి, తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితిలో ముగ్గురు చనిపోయారు. చంద్రబాబు అసమర్థ పాలనలో తిరుపతి క్యూలెన్లలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరి కుటుంబాలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఈ మరణాలు చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలు కావా? తన వల్ల జరిగిన దారుణాలను చంద్రబాబు మరిచిపోయారా?అని రజని ప్రశ్నించారు

## చంద్రబాబుతో చర్చలకు సిద్ధం.. కానీ ఆ హక్కులు వదులుకునే ప్రసక్తి లేదు: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలుత తెలంగాణను సంప్రదించకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక సాధ్యసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్) సమర్పించడమే ప్రస్తుత వివాదానికి మూలకారణమని రేవంత్ రెడ్డి అన్నారు."పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే మాతో చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేది కాదు. కేంద్రానికి ఏపీ నివేదిక ఇవ్వగానే, కేంద్రం కూడా అన్ని రకాల చర్యలకు సిద్ధమవుతోంది" అని ఆయన వివరించారు. ఈ అంశంపై చర్చించేందుకు తమకు ఎలాంటి బేషజాలు లేవని, ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై మాట్లాడుకుందామని ఆయన సూచించారు. "ఒక రోజు కాదు, అవసరమైతే నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని, ఈ భేటీలో బనకచర్ల అంశంపై సమగ్రంగా చర్చించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌ను అధికారికంగా చర్చలకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు" అని ఆయన అన్నారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు ఇప్పటికే అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని ఆరోపించారు."నీళ్లు, నిధుల పేరిట బీఆర్ఎస్ నేతలు మోసపూరిత సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకున్నారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కూడా గతంలో వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీశ్ రావులే" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను కృష్ణా జలాల్లో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీ అడిగితే మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుపడుతున్నారని, ఆయన వాదనలో పసలేదని అన్నారు. 2023లో కేంద్రానికి హరీశ్ రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు."విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. దీనిపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. గోదావరిలో 968 టీఎంసీలు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కానీ, కేటాయించిన నీటిని వాడుకునేందుకు అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదాలు తలెత్తుతున్నాయి" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడమే ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ వివాద పరిష్కారానికి ఎలాంటి కాలపరిమితి లేదని స్పష్టం చేశారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన అసహనంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని, తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీశ్ రావులేనని పునరుద్ఘాటించారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లైజనింగ్ అధికారిగా పని చేస్తున్నారని, కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, అమిత్ షా గతంలో అన్నారని గుర్తుచేశారు. దీనిపై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎవరైనా నిబంధనలు పాటించాల్సిందే: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. సినిమాలో చెప్పే డైలాగ్‌లు థియేటర్ వరకే బాగుంటాయని చెప్పారు. వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదన్నారు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందేనని సూచించారు. ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన జగన్ సినిమా డైలాగుల చెబుతూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందించారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిందేనని పవన్ కల్యాణ్ తెలిపారు. దీనిపై పోలీసులకు సర్కార్ ఇప్పటికే దిశానిర్దేశం చేసిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు. వారిపై రౌడీషీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని చెప్పారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలని వివరించారు. అలాంటి వారిని కట్టడి చేయకపోగా సమర్థించేలా మాట్లాడేవారి నేర ఆలోచనను ప్రజలంతా గమనించాలన్నారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచి పోవద్దని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.వైఎస్ జగన్ బుధవారం నాడు పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పర్యటించారు. ఈ క్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు చేలరేగిపోయారు. 'పొట్టేళ్లను నరికినట్టు నరుకుతాం నా కొడకల్లారా! 2029లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడినీ! రాజారెడ్డి రాజ్యాంగం పల్నాడు నుంచే మొదలు! అన్న వస్తాడు అంతు చూస్తాడు! ఐయామ్ డిక్లేరింగ్ ద వార్ జగన్ 2.0! అంటూ' ఆ పార్టీ శ్రేణులు ప్రదర్శించిన ఫ్లెక్సీలు చేసిన నినాదాలు, అరుపులుకేకలూ !ఈ చర్యలపై జగన్ మందలించాల్సింది పోయి వారిని వెనకేసుకొచ్చారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి పైగా దానికో కొత్త భాష్యం చెప్పే ప్రయత్నం చేశారు. పుష్ప చిత్రంలో డైలాగ్ కొట్టడం కూడా తప్పేనా? అంటూ సమర్థించుకొచ్చారు. గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టు నరికేస్తామని పోస్టర్‌లో ఉంది. అది పుష్ప సినిమా డైలాగ్. దానిని పోస్టర్‌లో పెట్టినా తప్పేనా? మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా? పుష్పలో చిత్రాలు పెట్టినా, గడ్డం చేతితో రుద్దుకున్నా తప్పేనా? అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం గమనార్హం.

## విశాఖలో గిరిజన విద్యార్థుల యోగసాధన

మొదటిపేజీ తరువాయి

ఒకేసారి 25,000ల మంది గిరిజన విద్యార్థులు ఆసనాలు వేయడంపై కేంద్ర మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ హర్షం వ్యక్తంచేశారు. యోగా సాధనతో విద్యార్థులు శారీరకంగా బలంగా ఉంటారని తెలిపారు. గిన్నిస్ రికార్డు సృష్టించేలా 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు చేసిన 25,000ల మంది గిరిజన విద్యార్థులను మంత్రి లోకేశ్ అభినందించారు. ఒక్క పిలుపుతో ప్రపంచం మొత్తం మనవైపు చూసే విధంగా చేసినందుకు అల్లూరి జిల్లా విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ధన్యవాదాలని చెప్పారు. ఈరోజు మనందరం గర్వపడాల్సిన రోజు అని లోకేశ్ పేర్కొన్నారు.యావత్ భారతదేశం కాదు, ప్రపంచం మొత్తం విశాఖవైపు చూసిన రోజు అని లోకేశ్ వివరించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గిరిజన బిడ్డలు చరిత్ర సృష్టించారని చెప్పారు. 25,000ల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమ స్కా రాలు చేయడం గిన్నిస్ రికార్డుగా శనివారం ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థు లందరికీ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు తరఫున అభినందనలని తెలిపారు. యోగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారని వివరించారు. ఈసారి విశాఖపట్నంలో నిర్వహించేందు<కు అవకాశం ఇవ్వాలని ప్రధాని మోదీని కోరామన్నారు. శనివారం నాడు ఐదు లక్షల మంది యోగాంధ్రలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించబోతున్నారని లోకేశ్ వెల్లడించారు.'యోగా అనేది కేవలం ఆసనాలు కాదు. మనందరికీ క్రమశిక్షణ నేర్పేది. నేను కూడా విద్యార్థి దశలో ఉన్నప్పుడు మా నాన్న నాతో యోగా చేయించేవారు. ఉదయాన్నే నిద్రలేపుతుంటే ఇబ్బంది పడేవాణ్ని. కానీ, ఆనాడు ఆయన నేర్పించిన క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయికి వచ్చా. అదే క్రమశిక్షణ పట్టుదల మీ అందరిలో ఉంది. ఏ ఆశయాలతో ముందుకెళ్లాలనుకుంటున్నారో ఆవిధంగా ముందుకెళ్లండి. విజన్‌తో పనిచే యండి. మీరు ఏదైతే సాధించాలనుకున్నారో ఆశక్తి మీలో ఉంది. కలలు కనండి. కష్టపడి పట్టుదలతో కృషి చేయండి' అని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచం మొత్తం మన వైపు చూసిందన్న మంత్రి సంధ్యారాణి విద్యార్థులు చాలా బాగా యోగాసనాలు చేశారని అభినందించారు.

## ఎమర్జెన్సీ సమయంలో సుప్రీంకోర్టు- న్యాయ చరిత్రలోనే అత్యంత చీకటి తీర్పు: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ:ఎమర్జెన్సీ సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ విమర్శించారు. ప్రపంచంలోని న్యాయ చరిత్రలోనే దాన్ని చీకటి తీర్పుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితి సమయంలో న్యాయవ్యవస్థ పాత్రను ఆయన శుక్రవారం ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటనపై సంతకం చేసిన అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌ను ప్రశ్నించారు."దేశంలోని తొమ్మిది హైకోర్టులు అత్యవసర పరిస్థితి ఉన్నా లేకపోయినా ప్రజలకు ప్రాథమిక హక్కులు ఉన్నాయని, న్యాయ వ్యవస్థను యాక్సెస్ చేయవచ్చని అద్భుతంగా నిర్వచించాయి. దురదృష్టవశాత్తు, సుప్రీంకోర్టు మొత్తం తొమ్మిది హైకోర్టులను రద్దు చేసి, చట్ట పాలనను విశ్వసించే ప్రపంచంలోని ఏ న్యాయ సంస్థ చరిత్రలోనూ అత్యంత చీకటి తీర్పును ఇచ్చింది" అని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు దేశంలో నియంతృత్వం, నిరంకుశత్వాన్ని చట్టబద్ధం చేసిందని జగదీప్ ధన్‌ఖడ్ విమర్శించారు. ఆపద సమయంలో, ప్రజాస్వామ్యం ప్రాథమిక సారాంశం తారుమారైన సమయం అది అని, ప్రజలు న్యాయవ్యవస్థను పనితీరును చూశారని చెప్పారు. రాజ్యసభలో ఇంటర్న్‌ల బృందాన్ని ఉద్దేశించి జగదీప్ ధన్‌ఖడ్ మాట్లాడారు.



ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి వ్యవహరించలేరని, రాజ్యాం గం చాలా వర్గీకృతమైనదని అన్నారు. రాష్ట్రపతికి సలహాలు ఇవ్వడానికి అలాగే సహాయం చేయడానికి ప్రధానమంత్రి నేతృత్వంలోని మంత్రి మండలి ఉందన్నారు. ఇది ఒక ఉల్లంఘన కానీ దీని వల్ల ఏం లాభం? దేశంలోని లక్షకు మందికి పైగా పౌరులను జైల్లో బంధించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 25ని 'రాజ్యాంగ హత్యా దివస్'గా పాటించాలని తెలివిగా నిర్ణయం తీసుకుందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.

ప్రజాభూమి


## యోగాడే కోసం సమర్ధ వంతంగా ఏర్పాట్లు పట్టాభిరాం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న యోగడే కోసం విశాఖ తూర్పు నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని పెదవాల్తేరు శాంతి ఆశ్రమం బీచ్ రోడ్లో యోగాడే కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న యోగాడే కార్యక్రమంలో ఎక్కడా ఎటువంటి లోపం లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్ధ వంతంగా చేస్తున్నా మన్నారు. దీని కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు రేయింబవళ్ళు చెమటోడ్చి కష్టపడి పని చేస్తున్నా రన్నారు. దీని కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపు తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతన రెడ్డి, చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి, చిన్న పిల్లి ఆనంద రెడ్డి, ఈశ్వర రావు, యశోద్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్ విజయానంద్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ సముద్రతీరంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శుక్రవారం పరిశీలించారు. ప్రధాన వేదిక, కంపార్ట్మెంట్లను, లోపల చేసిన ఏర్పాట్లను, ఎల్ఇడి స్క్రీన్, సౌండ్ సిస్టమ్ను పరిశీలించారు. అక్కడ చేసిన ఏర్పాట్లు గురించి సిఎస్కు ప్రధాన వేదిక ఇన్ఛార్జ్, వీఎంఆర్డిఏ కమిషనర్ కెఎస్ విశ్వనాధ్ వివరించారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సూచించారు ఏర్పాట్లన్నీ పకడ్బంధీగా నిర్వహించాలని ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు ఈ పర్యటనలో వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### 1.50 లక్షల ప్రదేశాల్లో యోగా ప్రదర్శన

రాష్ట్రంలోని సుమారు లక్షా, 50వేల ప్రదేశాల్లో శనివారం యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని యోగాంధ్ర నోడల్ అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు చెప్పారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, విశాఖపట్నంలోని అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు యోగా ప్రదర్శనలో పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర ప్రదేశాల్లో కూడా ప్రదర్శనలు జరుగుతాయని వివరించారు. ఇదొక సరికొత్త రికార్డు అని ఆయన పేర్కొన్నారు. సముద్రతీరంలో జరిగే యోగా దినోత్సవ వేడుకలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## విశాఖపట్నంకి చేరుకున్న రాష్ట్ర స్థాయి పోటీల విజేతలు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




రాష్ట్ర స్థాయిలో విజయవాడలో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన యోగాంధ్ర కాంపిటీషన్లలో బహుమతులు గెలుపొందిన అనంతపురం జిల్లాకు చెందినవారు ఈ నెల 21వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం విశాఖపట్నం చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఆయుష్ అధికారి డా.భాస్కరరావు ఆధ్వర్యంలో యోగాంధ్ర - 2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో భాగంగా బహుమతులు అనంతపురం పట్టణానికి చెందిన బి.భావన రసజ్ఞ, ఎం.చలపతి, గుత్తి పట్టణానికి చెందిన సి.విజయ భాస్కర్ చౌదరి, ఉరవకొండ పట్టణానికి చెందిన కే.సునీతా, టి.వర్ష అండ్ టీం, టీ.ప్రశాంత్, కె.మోహిత, కె. మోక్షిత, ఏ.ఆయుష్వంత్, కే.భరణి, బి.సాయి చంద్రశేఖర్ (ఉరవకొండ), కె.రుషిత తన్మయిలు విశాఖపట్నం వెళ్లారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొనే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో జిల్లాకు చెందినవారు పాల్గొని యోగా చేయనున్నారు. అనంతరం ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారు బహుమతులను అందుకోనున్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లా నుంచి ఎంతో ప్రోత్సహించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు, విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు సహకారం అందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్న వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత ఉపాధి శిక్షణ

ప్రజాభూమిప్రతినిది విశాఖ:

విశాఖపట్నం కంచరపాలెం బాలికల ఐటిఐ ప్రాంగణంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుండి ప్రరంభంకానున్న 2025-26 ఉచిత కోర్సులకు ఎస్సీ, ఎస్టీ చెందిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరించబడును. కేంద్ర ప్రభుత్వ ఉపాధి, లేబర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను ఏడాది పాటు ఉచితంగా అందించబడును. స్పెషల్ కోచింగి స్కీమ్ (కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు), ఓ లెవెల్ కంప్యూటర్ సాఫ్ట్ వేయర్, ఓ లెవెల్ కంప్యూటర్ హార్డ్ వేయర్ కోర్స్ లలో శిక్షణ అందించబడున. శిక్షణ కాలంలో, ఎంపికైన వారికి నెలకి రూ. వెయ్యి స్టైఫండ్ అందించబడును. ఆశక్తి, అర్హత గల వారు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా https://dbtscst.ncs.gov.in/users/signup లేదా NCSC ఆఫీస్ కు వచ్చి రుజువు పత్రాలతో అప్లై చేయవలను. అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ / 10o2 చదివియుండవలను. కుటుంబ ఆదాయం మూడు లక్షలు మించరాదు. వయసు జూలై ఒకటో తేదీకి 18 నుండి 27 (స్పెషల్ కోచింగి స్కీమ్), 18 నుండి 30 (ఓ లెవెల్) ఉండవలను. జూన్ 30న ధరఖాస్తు ఆఖరు తేదీ. పూర్తి వివరముల కొరకు వెంటనే 0891-2788700, https://dge.gov.inhttp://ncsc.gov.in ncs.vizag/facebook సందర్శించవలెను..

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయండి విశ్వ దీప సేవా సంఘం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలో ఈనెల 21వ తేదీ శనివారం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సంఘం ఆధ్వర్యంలో యోగ పై అవగాహనను బైక్ ర్యాలీగా నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, యోగా కార్యక్రమం నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. యోగ అనేది మానవ జీవన విధానంలో ఎంతో ప్రాముఖ్యతను ప్రాధాన్యతను సంతరించుకుంటుందని తెలిపారు. విశ్వదీప సేవా సంఘం వారు చేస్తున్న కార్యక్రమాల పట్ల కూడా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం చంద్రశేఖర్ రెడ్డి, ఓబులయ్య ,ప్రభాకర్ రెడ్డి ,మాధవ, జూజర్ రఘు, కేశవరెడ్డి, శేషు, సుబ్రహ్మణ్యం, నాగార్జున, ఆ, సూరి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ అందించే సేవలు వెలకట్టలేనివి - మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజభూమి ప్రతినిధి,మచిలీపట్నం:



రెవెన్యూ శాఖ అందించే సేవలు వెలకట్టలేనివని, అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ దినోత్సవమును పురస్కరించుకొని నగరంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మత్స్య కార్పొరేషన్ చైర్మన్ పాపారావు తదితరులు పాల్గొని రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రెవిన్యూ దినోత్సవం సందర్భంగా వారు ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన రెవిన్యూ అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఉద్యోగుల వారసులు 64 మందికి కారుణ్యనియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దాదాపు 238 సంవత్సరాల క్రితం ఏర్పాటైన రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవంను నిర్వహించాలని ఆదేశించటం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఉపద్రవం వచ్చినా.. భూ సమస్య ఉన్నా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మొదటిగా స్పందించి అండగా ఉండేది రెవెన్యూ విభాగం ఉద్యోగులే అని గర్వంగా చెప్పగలమన్నారు. జనన మరణ, కుల, ఆదాయ తదితర ఎలాంటి సర్టిఫికెట్లు అయినా రెవెన్యూ విభాగం అందించే సేవలు కొనియాడదగినవన్నారు. ప్రగతిలో ముందుకెళ్లడంలో వారిది ప్రత్యేక పాత్ర అన్నారు. గ్రీవెన్స్ కు వచ్చే సమస్యల్లో కూడా ఎక్కువ భాగం రెవెన్యూకు సంబంధించినవే అన్నారు. ఏ ప్రభుత్వంలో పనిచేసినా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నీతి, నిజాయితీ, చట్ట ప్రకారం వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం, ఉద్యోగులు చేసే ప్రతి పనికి జవాబుదారీగా ఉండాలన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవమును జరుపుకుంటున్నామని, ఆ శుభదిన సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీకి చెందిన విధి నిర్వహణలో ఆకస్మిక, అనారోగ్య సమస్యలతో ఇటీవల మరణించిన ఉద్యోగుల వారసులకు రెవిన్యూ విభాగంలో కారుణ్య నియామకాలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ఆర్టీసీలో సరిపడ ఉద్యోగాలు లేకపోవడంతో వారి అర్హతలకు తగిన విధంగా రెవెన్యూ విభాగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వ ఆస్తి అని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో ప్రజా ప్రతినిధులతో పాటు రెవెన్యూ అధికారుల పైన అంతే బాధ్యత ఉందని, గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు వంటి మండలాల్లో ఎంతో విలువైన పలు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని, భవిష్యత్తులో అభివృద్ధి కోసం అవసరమయ్యే ఆ భూములను కాపాడాలని అధికారులను కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో కెల్లా రెవెన్యూ శాఖ ప్రత్యేకమైందని, రెవెన్యూ విభాగం తలచుకుంటే ఏ పని అయినా సమర్థవంతంగా నిర్వహించగలదన్న నమ్మకం కల్పిస్తుందన్నారు. రెవెన్యూ విభాగం ప్రతి అభివృద్ధి పనిలో వెన్నుముకగా వ్యవహరిస్తుందన్నారు. వ్యక్తిగత, కుటుంబ సంతోషాలను సైతం పక్కనపెట్టి శాఖ కోసం కష్టపడి పని చేస్తారని వారి సేవలను కొనియాడారు.. కారుణ్య నియామకాలకు కృషి చేసిన డిఆర్ఓ, కలెక్టరేట్ ఏవోని ఆయన ఈ సందర్భంగా అభినందిస్తూ.. ఉద్యోగ అవకాశాలు పొందినవారు అంకిత భావంతో పని చేయాలని సూచించారు.

ఎంపీ మాట్లాడుతూ మనిషి పుట్టుక నుంచి మరణం వరకు రెవెన్యూ విభాగం నుంచే అధిక మొత్తంలో సేవలు పొందుతామని అన్నారు. వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, ఓటు హక్కు, పట్టాదారు పాసు పుస్తకాలు తదితర పత్రాల జారీ, భూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం తదితర సేవలను అందిస్తూ ప్రజలతో మమేకమై ఉంటారని వారి సేవలను కొనియాడారు.

ఎస్పీ మాట్లాడుతూ రెవెన్యూ సేవలను గుర్తించేందుకు ఒకరోజును ఏర్పాటు చేయటం రెవెన్యూ శాఖకు గర్వకారణం అన్నారు. ప్రజల గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ పారదర్శకతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో సంభవించిన వరదలు, సాధారణ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించి నిరుపమాన సేవలు అందించారని అభినందించారు. ప్రస్తుతం జిల్లాలో రీ సర్వే సమర్థవంతంగా చేస్తున్నారని, రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. 22 ఏ నిషేధిత భూముల గుర్తింపు, తొలగింపు, ధాన్యం సేకరణ వంటి కార్యక్రమాలను రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారని ఈ సందర్భంగా అభినందించారు.

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు తదితరులు ప్రసంగించి రెవిన్యూ శాఖ అందిస్తున్న సేవలను అభినందించారు. శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అతిథులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయ ప్రసాద్, రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంటి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు చేయడానికి రెవెన్యూ వ్యవస్థ నిరంతరం అందుబాటులో ఉంటుంది

### ఆర్డిఓ మహేష్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ప్రజలకు సేవలు చేయడానికి రెవెన్యూ వ్యవస్థ నిరంతరం అందుబాటులో ఉంటుందని, రెవెన్యూ వ్యవస్థను అభివృద్ధి పరచడానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవమును ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ప్రజలకు సేవ చేసే శాఖగా మిగిలిన అన్ని శాఖల కంటే ముందంజలో ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారంలో అధికారులు నిష్టతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే రెవెన్యూ సేవలపై కార్యాలయమునకు వచ్చిన కొంతమంది ప్రజలకు అవగాహన కూడా తప్పక కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో డిజిటల్ సేవల ప్రాముఖ్యతను వివరించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ శాఖలో క్రింది స్థాయి నుండి పనిచేసే ప్రతి అధికారి ప్రజలకు అందించే సేవలు అనగా పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ వారసత్వ మార్పులు ఎన్ఓసి ఇతర సేవలను వేగంగా పారదర్శకంగా అందించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ శాఖలో సుదీర్ఘంగా విధులు నిర్వర్తించి వీఆర్వోగా పదవీ విరమణ పొందిన హరి హర రావును ఘనంగా సన్మానించారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు రెవిన్యూ శాఖ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ బాబు,ఏవో కతిన్ కుప్రా, డివిజనల్ ఇన్స్పెక్టర్లు అంజలి, మురళి, వీఆర్వోలు, వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధను కనపరచాలి

### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధను తప్పక కనపరచాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప, కార్యదర్శి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు నెలవారి చెకప్పులను తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. కుటుంబంలోని సభ్యులందరూ కూడా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలని తెలిపారు. ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విరాళా దాతగా సంస్థ డైరెక్టర్ రాంప్రసాద్ వ్యవహరించడం పట్ల కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ ఏపీ ఫణి మెరిట్ టెస్ట్ నందు రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన దాసరి లలితేష్,ఉక్కిసల ఓబులేసులు అభినందించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి మాట్లాడుతూ, మానవతా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ ,సహకారదర్శి రామకృష్ణ, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా సాధన కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలి

### ఇకపై యోగాను అలవాటుగా మార్చుకోవాలి

### సరస్వతి, గౌతమి ఘాట్ వద్ద వ్యవసాయ అనుబంధ, పర్యటక, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో యోగా సాధన

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నగరం లోని వివిధ శాఖల ఆధ్వర్యంలో 14 చోట్ల యోగా సాధన కార్యక్రమంలో భాగంగా స్థానిక గౌతమీ ఘాట్ దగ్గర డాక్టర్స్ ఆధ్వర్యంలో యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నమెంట్ హోమియో పతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కేవివిఎస్ సత్యకుమార్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 5 వేల 500 లకు పైగా ప్రాంతా లలో 8 లక్షల 51 వేల మంది కి పైగా ప్రజలు భాగస్వామ్యం చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. మాసోత్సవ యోగ శిక్షణ కార్యక్రమం చివరి దశకి చేరుకున్నదని, ఇది ఇంతటితో ముగించకుండా ప్రతిరోజు యోగ సాధన చేయాలని ఆయన పేర్కొన్నారు. ఏపీ ఎమ్ ఐ పి పిడి ఏ దుర్గేష్ మాట్లాడుతూ, 21వ తేదీ విశాఖపట్నం నందు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పాల్గొను అంతర్జాతీయ యోగా దినోత్సవం లో శిక్షణ పొందిన వారందరూ విరివిరిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నట్లు తెలియ జేశారు. డాక్టర్లు సైతం నయం చేయలేని కొన్ని మొండి జబ్బులను యోగా సాధన వలన నయం చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. యోగ సాధన క్రమం తప్పకుండా చేస్తూ ఉంటే శరీరంలో అనేక అద్భుతమైన మార్పులు వస్తాయని ఆయన అన్నారు.



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి నగర ప్రజలందరూ భాగస్వాములు కావటం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. శనివారం నిర్వహించబోయే కార్యక్రమంలో కూడా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని , ప్రజల్లో స్ఫూర్తి కలిగిస్తోందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి పి
. వెంకటాచలం, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఏ దుర్గేష్ , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, గవర్నమెంట్ హోమియోపతి మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ పివివిఎస్ఎన్ చౌదరి, మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఆయుష్ మోడల్ అధికారులు, పర్యాటక, ఆయుష్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

## సుధీర్ కెరీర్ & మెంటల్ హెల్త్ కౌన్సెలర్, ఎస్ ఎస్ ఏ



ప్రజా భూమి, కామవరపుకోట

రావికంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం మానసిక ఆరోగ్యం, మానసిక ప్రవర్తన అంశాల పై అవగాహన కల్పించారు. హెచ్ ఎమ్ యు. భీమరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా కెరీర్, మెంటల్ హెల్త్ కౌన్సెలర్ ఏం. సుధీర్ కుమార్ విద్యార్థులకు మానసిక వత్తిడిని జయించే పరిస్థితులను వివరించారు. చదువుతో నే బంగారు భవిష్యత్ సాధ్యమని , ఈ వయసులో ప్రతి విషయాన్నీ వినూత్నంగా ఆలోచిస్తేనే పోటీ ప్రపంచంలో మంచి ఫలితాలను రాబట్టగలరని, ఇలాంటి విద్యార్థి దశలో ఎలాంటి ఆకర్షణలకు లోనవకుండా... ప్రతి విద్యార్థి తన మానసిక స్థితిని మెరుగుపరచుకుంటే భవిష్యత్ కు ఎటువంటి అవరోధాలు ఉండవని తెలిపారు. అనంతరం హెచ్ ఎమ్ భీమరాజు మాట్లాడుతూ విద్యార్థులకు కౌన్సెలింగ్ ఏంతో ఉపయోగకరం అనీ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న ఎస్ఎస్ఏ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు భీమరాజు తో పాటు ,స్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అబ్జర్వర్ ను కలిసిన మాజీ జెడ్పిటిసీ బాసిన రాజబాబు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలానికి కొత్తగా నియమించిన అబ్జర్వర్ రావూరి కృష్ణ ని ఆయన నివాసం వద్ద మాజీ జెడ్పిటిసీ బాసిన రాజబాబు మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పరిస్థితులను వివరించారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే మండల పార్టీ అధ్యక్షులుగా ఈసారి బీసీలకు ఎస్సీలకు ప్రాధాన్యత కల్పించాలని కోరడం జరిగింది... కే ఎస్ ఎస్ సభ్యులుగా ఉంటేనే పార్టీ పదవుల్లో కొనసాగుతారని తెలియజేయడంతో కే ఎస్ ఎస్ ప్రక్రియ అంతా రహస్యంగా జరిగిందని కష్టపడి పనిచేసిన వారు ఎవరు కేఎస్ఎస్ నియామకాల్లో లేరని ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనిపై పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి తో మాట్లాడి త్వరలోనే జీలుగుమిల్లి మండల వ్యాప్తంగా మీటింగ్ ఏర్పాటు చేసి గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారని తెలియజేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలి, సిబ్బందికి తాసిల్దార్ సూచన!

ప్రజాభూమి ,వేలేరుపాడు



ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బందిపై ఎంతైనా ఉందని తహసిల్దార్ డి వి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ డే కార్యక్రమాన్ని స్థానిక కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది పలు రాజకీయ పార్టీల నాయకులతో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ అధ్యక్షతన రెవిన్యూ డే కార్యక్రమముజరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ,ప్రతి రెవిన్యూ ఉద్యోగి ప్రజలతో కలిసిమెలసి వారికి తహశీల్దార్ వారి కార్యాలయము నుండి వచ్చు సర్వీసులను అందచేయవలెనని, ప్రతి గ్రామములో గ్రామ రెవిన్యూ అధికారి ప్రజలకు , రైతులకు అందుబాటులో ఉండి వారికి వచ్చు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించవలసినదిగా కోరారు. రెవిన్యూ డే శుభాకాంక్షలు కార్యాలయ సిబ్బందికి, గ్రామ రెవిన్యూ అధికారులకు, గ్రామ రెవిన్యూ సహాయకులకు తెలిపియున్నారు. ఈ సమావేశములో వేలేరుపాడు మండలములోని ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు,గ్రామ రెవిన్యూ సహాయకులు పాల్గొనియున్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు

2025-26 విద్యా సంవత్సరమునకు 6,7,8,9 తరగతుల్లోమిగిలిన సీట్లకు అడ్మిషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. రేపటి నుంచి ఆయా పాఠశాలలో ఈ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి బి. ఉమాకుమారి శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 25- జూన్ -2025 , ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటలకు పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

6,7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లు:- బాలురు :- 6 వ తరగతి కి 36 ( ఎస్సి, ఎస్టీ, బీసీ-సి, ఓ.సి, బీసీ వెనుకబడిన వర్గాల)7 వ తరగతి కి 3 (ఎస్టీ)8 వ తరగతి కి 18 (ఎస్సి, ఎస్టీ, బీసీ-సి, ఓ.సి)9 వ తరగతి కి 11 (ఎస్సి, ఎస్టీ, బీసీ-సి, ఓ.సి)బాలికలు :- 6 వ తరగతి కి 35 (ఎస్సి, ఎస్టీ, బీసీ-సి, ఓ.సి, బీసీ వెనుకబడిన వర్గాల) 9 వ తరగతి కి 02 (బీసీ వెనుకబడిన వర్గాల)పరీక్ష తేది :- 25.06.2025.పరీక్ష టైమ్ :- 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు బాలికలు లకు పరీక్ష కేంద్రం :- డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకులం వట్లూరు , ఏలూరు జిల్లా బాలురు లకు పరీక్ష కేంద్రం :- డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకులం పెదవేగి, ఏలూరు జిల్లా



# తల్లి చెంతకు చేరిన బిడ్డ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఇటీవల మండల పరిధిలోనీ కొక్కెరగూడెం గ్రామం వద్ద అటవీ ప్రాంతంలో ఒక ప్లాస్టిక్ కవర్లో అప్పుడే పుట్టిన ఒక పసి కందును ఉంచి చెట్టుకు వేలాడదీసి గుర్తు తెలియని వాళ్ళు వదిలి వెళ్ళిన విషయం పాఠకులకు విధితమే. ఈవిషయమై స్తానిక పోలీసులు, అధికారులు ఆబిడ్డ కన్న తల్లి నీ కనుగొని భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిడ్డను కన్నతల్లికి శుక్రవారం అధికారులు అప్పచెప్పారు. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తల్లి బిడ్డను వదిలివేయడం అయినది, కావున పూర్తిస్థాయి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లి యొక్క అంగీకారంపై బిడ్డను తల్లికి తిరిగి ఇవ్వటం జరిగిందని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కె రాధా, జి ఎం ఎస్ కె కుందులూరు పంచాయతీ భవాని, మహిళా పోలీస్ మౌనిక, ఆశా వర్కర్ ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చెర్యలో భాగమే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్ట్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చెర్యలో భాగమే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్ట్ అని, ఈ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నామని, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల మరియాదాస్ అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు అధ్యక్షతన మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఇంటివద్ద వైసీపీ నాయకులు శుక్రవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆవుల మరియాదాస్ మాట్లాడుతూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని లిక్కర్ కేస్ లో కావాలనే అరెస్ట్ చేసారని, లిక్కర్ స్కాం కి అతనికి సంబంధం లేదని వైసీపీ లో చురుకుగా వుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, అలాగే వైసీపీ పార్టీ అనుబంధ సంఘాలకు ఆర్గనైజర్ గా ఉన్నడని ఆయనను అరెస్ట్ చేసారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనబెట్టి ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్ట్ లు చెయ్యటానికి ఈ కూటమి ప్రభుత్వం ఎక్కువ సమయం కేటాస్తుందని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజులలో కూటమి ప్రభుత్వం కి పరభావం తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఆర్. టి. ఐ. విభాగం అధ్యాక్షులు బొడ్డు సత్యనారాయణ, శ్రీరామగిరి దేవస్థానము మాజీ చైర్మన్ రేవు బాలరాజు, వడ్డీగూడెం దేవస్థానం మాజీ చైర్మన్ ముత్యాల సాయి, రాజుపేట ఉపసర్పంచ్ ముంజుపు రాము, ముత్యాల శ్రీధర్, మోడెమ్ నరేష్, రెడ్డిమల్ల శ్రీనివాస్, రేవు పోసి, బొర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యం ఉదయం పూట యోగాసనాలు సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. ప్రస్తుత యాంత్రికరణ జీవితంలో దీర్ఘకాలిక రుగ్మతల నుంచి ఉపశమనం లభించడానికి యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే యోగాసనాల సాధన చేయాలని, తద్వారా ఆయువు ప్రమాణాలు పెంచుకోవాలని ఎంపీ సూచించారు. యోగ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించేలా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014లో జరిగిన యూఎన్ ప్రసంగంలో చొరవ తీసుకున్నారని, దీనికి సంబంధించిన తీర్మానానికి ప్రపంచవ్యాప్తంగా విస్తృత మద్దతు లభించిందని ఎంపీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 177 దేశాలు దీనికి మద్దతు ఇచ్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అనంతరం న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్, ఢిల్లీతో సహా ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 21 జూన్ 2015న విజయవం తంగా నిర్వహించారని ఎంపీ తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని చరిత్రలో నిలిపేలా విశాఖపట్నం వేదికగా ఏర్పాట్లు చేసిందని ఎంపీ పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరు తమ వివరాలను ఈ క్రింద ఇచ్చిన సైట్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి, అదే స్ఫూర్తిగా పనిచేయాలి: ఎంపీడీవో

ప్రజాభూమి,వేలేరుపాడు



మండలంలోనీ నార్లవరం గ్రామంలో ఎంపీడీవో శ్రీహరి ఆధ్వర్యంలో సర్పంచ్ మడివి.రంగమ్మ అధ్యక్షతన"జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ గౌరవ్ వార్స్ వేడుకలు"గ్రామసభ నిర్వహించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వనికి చెందిన పథకాలు ప్రతి గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు, అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ, మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశం కోసం,దేశ ప్రయోజనాలు కోసం అందులో భాగంగా గిరిజలు ఎంతో అభివృద్ధి చెందాలని అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారు , ఆ పథకాలు గిజనలకు అందించటం జరిగినది. నేరుగా వారికే అందేవిదంగా , మీ గ్రామములోనే " జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ గౌరవ సభ " నిర్వహించటం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్య క్రమములో ఎవరైకైనా పథకాలు అందని వారు ఉంటే నేరుగా అక్కడే ఉన్న అధికారుల ద్వారా మీ సమస్య పరిష్కారం అవుతుందని, అందుకే జన్ జీవన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ గౌరవ సభ పెట్టడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలేరుపాడు మండల కూటమి నాయకులు వేలేరుపాడు ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల.ఆదినారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జి కొవ్వాల. క్రాంతి కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణంపై సమీక్ష..అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ, తదితర సమస్యలను అధిగమించి త్వరితగతిన రహదారుల నిర్మాణం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. శుక్రవారం పలు జాతీయ రహదారుల నిర్మాణం, భూసేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టిసీమ-జీలుగుమిల్లి 365 బి.బి. 40 కి.మీ. రహదారికి సంబంధించి త్వరగా భూసేకరణ చేసి నిర్మాణ దారులకు స్వాధీనం చేయాలని ఆదేశించారు. మిగిలిన రైతులను సమన్వయంచేసి భూమి సేకరించి సకాలంలో నష్టపరిహారం అందించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి తహశీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా ఖమ్మం, దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి సంబంధించి ఆయా అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబధించి రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలని కొవ్వూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. కొయ్యలగూడెం పరిధిలోని రైతులకు పరిహారం చెల్లించి రోడ్డునిర్మాణానికి అవసరమైన భూమిని నిర్మాణదారులకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని రాజమండ్రి ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. పామర్రు, ఆకివీడు 165 జాతీయ రహదారికి సంబంధించి గోనేపాడు వద్ద ఆర్వోబి నిర్మాణానికి అవసరమైన భూమి విషయంలో రైతులతో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్డిఓ, కైకలూరు తహశీల్దారను ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఎన్.హెచ్ అధికారులు పలువురు తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రతో ప్రపంచ రికార్డు..

## యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి..

## 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జయప్రదం చేద్దాం..


## ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పిలుపు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



యోగతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు అన్నారు.. ఈ సందర్భంగా ఏలూరులో ఉన్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ కార్యాలయంలో రెడ్డి అప్పల నాయుడు యోగా విశిష్టత గురించి మాట్లాడారు. ప్రతి నిత్యం తెల్లవారుజామునే నిద్ర లేచి, కనీసం మన జీవితం కోసం, మనం ఒక గంట కేటాయించాలని, మనకి దగ్గరలో ఈరోజు చాలామంది యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని, అక్కడికి వెళ్లి మంచి మంచి యోగ ఆసనాలు, ప్రాణాయామాలు, సాత్వికాహారం ఎలా తీసుకోవాలి వారి దగ్గర శిక్షణ పొందడం అవసరమని చెప్పారు.. మనం తీసుకునే శ్వాసని నియంత్రణ చేసి ప్రశాంతంగా ఉండగలిగిన నాడు మన ఆయుర్దాయం మరింత పెరుగుతుందని, హిమాలయ యోగులు టిబిటన్ పరిసర ప్రాంతాల్లో, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన కాశీలో వందల సంవత్సరాలు వయసు ఉన్న యోగులు తిరుగుతూ ఉంటారని, యోగా చేయడం వల్ల మనలో క్రమశిక్షణ ఏర్పడుతుందని, కేవలం తెల్లవారుజామున బ్రాహ్మీమయ ముహూర్తంలో లేచి యోగా చేయడం వల్ల ఇన్ని మార్పులు ఉంటాయని, మన అఖండ భారతావనిలో పతంజలి మహర్షి యోగ సూత్రాలను అద్భుతంగా చెప్పారని, రేపు జరిగే ఈ కార్యక్రమానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిత్యం యోగా చేస్తూ భారతదేశానికి ఒక రోల్ మోడల్ గా నిలిచిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర దేశాల ప్రతినిధులు రేపు జరిగే విశాఖపట్నంలోని యోగా డేలో ఐదు లక్షల మందితో పాల్గొంటున్నారని, ఏలూరు పరిసర ప్రాంత ప్రజలు మీకు దగ్గరలో జరిగే ఈ యోగా డే వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు. 11 వ యోగా డే నీ విశాఖపట్నం లో నిర్వహించడం మన అదృష్టం అని, ఈ సందర్భంగా యోగాని చేద్దాం - ఆనందకర జీవితాన్ని సాగిద్దాం అని రెడ్డి అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. అలాగే యోగ ప్రతి ఒక్కరీ దైనందిక జీవితంలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు..

# ఎకో సెన్సిటివ్ జోన్ ను వ్యతిరేకిస్తూ గ్రామసభల తీర్మానం



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

అటవీ అధికారులు ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అన్నవరం, ఉమ్మడివరం, రేఖపల్లి, గ్రామాలలో గ్రామసభలను నిర్వహించగా, అదే గ్రామ సభలలో ఎకో సెన్సిటివ్ జోన్ ను వ్యతిరేకిస్తూ స్థానిక గిరిజనులు తీర్మానం చేశారు.జరిగిన ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట పాపికొండల నేషనల్ పార్కుకు అనుబంధంగా మీ గ్రామ పరిసరాలలో ఉన్న భూమిని కొంత భాగం సేకరించడం గ్రామసభ లక్ష్యమని, గ్రామస్తులు అందరూ అంగీకారం మేరకే ఈ సభ తీర్మానం చేస్తుందని తెలియపరిచారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఎకోజోన్ పేరిట గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని తెలిపారు. అధికారులు చెప్పిన చదివి వినిపించిన విషయాలన్నీ గమనించిన స్థానిక గ్రామాల గిరిజన ప్రజలు ఓ ప్రక్క పోలవరం ప్రాజెక్టు లో కొద్ది భూమి మునిగి పోతుంటే, మరో ప్రక్క ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట ఫారెస్ట్ అధికారులు భూమిని సేకరించ డానికి ప్రయత్నించడం పద్ధతి కాదని, ఏజెన్సీ ప్రాంతం అయిన మా గ్రామాలలో అటవీ హక్కుల చట్టం అమలులో ఉందని, ఈ భూమిపై ఈ అటవీపై గిరిజనులుగా మాకు ఎంతో హక్కు ఉందని అన్నారు. ఇప్పటికే పాపికొండల నేషనల్ పార్క్ పేరిట ఎన్నో రకాల షరతులు విధిస్తూ అడవులలో అటవీ సంపదను సేకరించడం కూడా నేరమే నంటూ జులూమ్ చేస్తున్న ఫారెస్ట్ అధికారులు, ఎకోజోన్ పేరిట మాభూములు సేకరించడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని, ఈ గ్రామ సభలో ఎకో జోన్ కు వ్యతిరేకంగా గ్రామసభ తీర్మానం చేయాలని ఆయా గ్రామాల ప్రజలందరూ ఏకగ్రీవంగా నిర్ణయించి తీర్మానించారు ఈ గ్రామ సభల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ పూనేమ్ సరోజిని, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, ఉప సర్పంచ్ పాయం లక్ష్మణరావు, పిసా కమిటీ ఉపాధ్యక్ష , కార్య దర్శులు సారా. పాండ్రాజు, వేటగాని. సూరి, పాయం.సుబ్బారావు, సోయం. జోగారావు, బురక మారయ్య, సోడి దినేషా, వన సంరక్షణ సమితి నాయకురాలు సోడి వెంకమ్మ, వార్డు మెంబర్లు,ఫారెస్ట్ అధికారులు శ్రీరామ్, పలు గిరిజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులు,ట్రేడర్లతోమాట్లాడిన జేసి శుభంబన్సల్,ఆర్డిఓ రామ్మోహన్..!

ప్రజాభూమి, చంద్రగిరి:



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు మ్యాంగోనగర్ లో రైతులతో,ట్రేడర్లతో శుక్రవారం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ఆర్డిఓ రామ్మోహన్ కలిసి మాట్లాడారు.కార్యక్రమానికి చంద్రగిరి డి.ఎస్.పి బేతంపూడి ప్రసాద్ విచ్చేశారు.దామలచెరువు వద్ద మామిడికాయ రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని ఆ మొత్తాలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు.ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి విధించలేదని,ైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని తెలిపారు.ప్రతి రాంపు వద్ద విఆర్వోలను,పోలీస్ కానిస్టేబుల్ ను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు.పాకాల మండలం,రామిరెడ్డి ఇండ్లు గ్రామం,ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలోని సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి,పాకాల తహసిల్దార్ సంతోష్ సాయి,పాకాల సీ.ఐ సుదర్శన ప్రసాద్,హార్టికల్చర్ అధికారి,తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం జూన్ 21న విశాఖపట్నంఆర్కే బీచ్ లో అందరం కలుద్దాం రండి కదలిరండి

### గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పుదాం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారం. నేను మీ వరుపుల సత్యప్రభ రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలిని. యోగా ఆవశక్యతను తెలియజేసేందుకు, ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు జూన్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో నేను పాల్గొంటున్నాను. జూన్ 21వ తేదీన విశాఖపట్నం వద్ద ఉన్న ఆర్కే బీచ్ లో జరిగే అతి పెద్ద యోగా దినోత్సవ వేడుకలో మీరందరూ మాతో పాటు కలిసి పాల్గొనాలని ఆహ్వానిస్తున్న ను అని తెలిపారు.. గిన్నిస్ అఫ్ వరల్డ్ రికార్డును నెలకొల్పాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రతిపాడు నియోజకవర్గమంతా ఉన్న యువత కూటమి నాయకులు తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మన రాష్ట్రం గర్వపడేలా చేద్దాం మని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభా రాజా పిలుపునిచ్చారు . యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో అందరం కలుద్దాం అని ఆమె అన్నారు.

## మండలంలోని రూరల్ పంచాయతీలలో ఘనంగా యోగా దినోత్సవం ఏలేశ్వరం ఎంపీడీవో సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఏలేశ్వరం మండలంలోనిరూరల్ పంచాయతీలలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. జూన్ 21తేది అంతర్జాతీయ యోగ దినోత్సవము సందర్భంగా ఏలేశ్వరం మండల పరిధిలో గల అన్ని గ్రామ సచివాలయములు, పాఠశాలలు, కమ్యూనిటీ హాలుల నందు సచివాలయ సిబ్బంది శిక్షకులుగా యోగంధ్ర కార్యక్రమం ఉదయం గం. 7 నుండి 7:45 వరకు యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏలేశ్వరం మండల ఎంపీడీవో సత్యనారాయణ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఆయా గ్రామంలో సర్పంచ్ లు, ఎంపీటీసి సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక గ్రామస్తులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## బాల బాలికల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై లక్ష్మీకాంతం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



మండల కేంద్రమైన ప్రత్తిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యతో పాటు విద్యార్థులు ఉన్నత విలువలు గల వ్యక్తులుగా గుర్తింప బడాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఫోక్సో చట్టం,సైబర్ చట్టాలు,సైబర్ నేరాలు,మిస్సింగ్ కేసులు తదితర చట్టాలపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన కల్పించారు. ఫేస్బుక్,ఇన్స్టా, వంటి పలు వెబ్సైట్ల ద్వారా మహిళలు,యువత మోసాలకు గురవుతున్నారని అన్నారు. అపరిచిత వ్యక్తులతో సామాజిక మాధ్యమాలలో దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఉత్తమ విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మి విద్యార్థులకు తెలిపారు. ఈ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురం ఏపీవోగా రెడ్డిబాబు బాధ్యతలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల ఉపాధి హామీ ఏపీవోగా రెడ్డిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాజవొమ్మంగి నుంచి బదిలీపై ఆయన వి.ఆర్.పురం మండలానికి వచ్చారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంకు వచ్చిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో 4,300 మంది జాబ్ కార్డులు కలిగిన శ్రామికులు ఉన్నారని, ప్రస్తుతం 1,550 మంది ఉపాధి పనులకు వస్తున్నారని పేర్కొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట



జూన్ 20వ తేదీ రెవెన్యూ డే గా ప్రభుత్వం ప్రకటించడంతో కాకినాడ జిల్లా జగ్గంపేటలో శుక్రవారం రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మరియు ఇన్చార్జి తాసిల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో రెవెన్యూ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన రిటైర్డ్ వీఆర్వోలను పూలమాలలు, శాలు వాళ్లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వడ్డీ శ్రీనివాస్ రావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## భాష్యం స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు






ప్రజా భూమి జగ్గంపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగ్గంపేట రావులమ్మ నగర్లోని గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు రోజులుగా భాష్యం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు యోగ సాధన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగమవ్వాలన్నారు. ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుఅన్నారు. శనివారం కూడా ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవినాగ్ విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వీఆర్ఏ మౌళి

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న వ్య పిట్టా వెంకట మౌళి కాకినాడ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జూన్ 20వ తేదీ శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ మౌళిని కాకినాడ జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నిడమర్తి సురేష్, జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయ అధికారులు, మండల వీఆర్ఏలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏలేశ్వరం పట్టణ పాలకులారా మా విజ్ఞప్తి వినండి

### పార్టీలకు అతీతంగా ఏలేశ్వరం నగర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయండి...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





మండల కేంద్రమైన ఏలేశ్వరంలో పారిశుద్ధ్యం లోపం, మంచినీటి కుళాయిల నుండి వృధాగా నీరు పోవడం, 365 రోజులు వీధిలైట్లు వెలుగుతూ ఉండడం లింకు రోడ్ల అభివృద్ధి పరచకపోవడం మెయిన్ రోడ్ లో అట్టహాసంగా నిర్మించిన మురికి కాలువల నిర్వహణ లోపించడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజాప్రతినిధుల అలసత్వం వెరసి ఏలేశ్వరం పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన వెల వెల పోతుంది. ఇంటి పన్నులు జాస్తి అభివృద్ధి లోపంతో ప్రజలు ప్రజాప్రతిని పట్ల అధికారుల వ్యవహార తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నగర పంచాయతీ పరిధిలో 33 వేల ఓటర్లతో సుమారు 50 వేలకు పైగా ప్రజలు 20 వార్డులలో నివాసం ఉంటున్నారు. ఈ పట్టణంలో అప్పట్లో జరిగిన స్థానిక ఎన్నికలలో 20 వార్డులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 16 మంది విజయం సాధించగా టిడిపి పార్టీ తరుపున 4 గురు మాత్రమే విజయం సాధించారు. ఈ నగర పంచాయతీ పై అప్పట్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకుడు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రతి వార్డుపై నిఘా ఉంచి పార్టీ అభివృద్ధికి పార్టీ లక్ష్యాన్ని ప్రెస్టేజ్ గా తీసుకొని అభ్యర్థుల ఎంపికను వారి గెలుపును ఆకాంక్షిస్తూ కృషి చేశారు ఆయన కృషి ఫలితంగా విజయం సాధించిన 16 మంది వార్డు సభ్యులలో 8 మంది వార్డు సభ్యులు వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి టిడిపి పార్టీ తీర్థపుచ్చుకొని వైఎస్ఆర్ పార్టీని మైనార్టీలో పడేశారు. అలాగే 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ ఘోరపరాజ్యం పొందగా తిరిగి ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఖాతాలో జమా అయింది. ఈ నేపథ్యంలో నగర పంచాయతీ లో అత్యధిక మెజార్టీ ఉన్న తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి శ్రీకారం చుట్టినప్పటికీ ఎవరైతే అధికారంలో ఉన్న వార్డు కౌన్సిలర్ ఇంటి చుట్టూ తో పాటు ఆ పరిసరాలలో మాత్రమే నగర పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యం కానివ్వండి వీధి దీపాలు కానివ్వండి వీధి రోడ్ల తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. ఆయా వార్డులో విజయం సాధించిన కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా నగర అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఉండగా వారి యొక్క పైరావిలపై ఆయా వార్డులలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసుకుంటున్నారు.

కానీ మిగతా వీధులలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తత్సర్యం పాటిస్తున్నారని అపవాదులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో బిసి కార్పొరేషన్ లోన్ల వ్యవహారంలోనూ ఎస్సీ కార్పొరేషన్ లోన్ల వ్యవహారంలోనూ వార్డు కౌన్సిలర్ అభిష్టం మేరకే ఆయా పథకాలను అమలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే నగర పంచాయతీలో ఉన్న 20 వార్డులలో పారిశుధ్య లోపం కొట్టవచ్చినట్లు కనబడుతున్న వీధిలైట్ల వ్యవహారంలో కేవలం మెయిన్ రోడ్లకే పరిమితం చేసి మురికివాడలోనూ లోపల వీధులను ఆదిమరచి నట్లు వ్యవహరిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు ఇదేమి అన్యాయం అంటే రాష్ట్రంలో కూటమి పార్టీల నాయకులు ఏది చెప్తే అదే చేయాలని దిసా నిర్దేశాలు వారే తీసుకుంటున్నారని అధికారులు వాపోతున్నారు. మురుగు కాలువల అభివృద్ధి కానీ వీధి దీపాల వ్యవహారం సంక్షేమ పథకాల అమలు డ్వాక్రా మహిళలకు రుణాల ఏర్పాటు తదితర అంశాలలో వారు ఏం చెప్తే అదే చేయాలని హెూకుం జారీ చేసినందున తాము ఏమి చేయలేవని అధికారులు చేతులు పైకి ఎత్తేస్తున్నారు. నగర పంచాయతీలో ఉన్న 20 వార్డులలో మంచినీటి ట్యాంకుల నుండి విడుదలయ్యే నీటిని కుళాయిలు లేక వృధాగా పోతున్న మంచినీటిని అరికట్టే నాధుడే గర్వయ్యారని పలువురు ఆక్షేపిస్తున్నారు. కుళాయిలకు ట్యాప్ లు లేకపోవడంతో మంచినీరు వృధాగా పోయి ప్రజలు మంచినీటికీ ఎద్దడికి గురవుతున్నారు . ఈ పరిస్థితి నుండి ప్రజా ప్రతినిధులు అధికారులు గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం కార్యక్రమాన్ని అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా తెల్లవారకముందే లేచి నగరసంచారం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ప్రజా ప్రతినిధుల్లారా దయచేసి ఏలేశ్వరం పట్టణ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా వ్యవహరించి కృషి చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## ప్రత్తిపాడు సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు






అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర' పేరిట నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. మే 21 నుంచి జూన్ 21 వరకూ జరుగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్సైలు, స్టేషన్ సిబ్బంది యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించి యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం,ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు,అన్నవరం ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన,ఆనందకరమైన సమాజం కోసం యోగా చేయాలని పిలుపిచ్చారు. మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకునేందుకు యోగా ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను చేపట్టిందన్నారు. 45 నిమిషాల ఆసనాలతో అనారోగ్యాలు దరి చేరకుండా చూడవచ్చునని,ఎటువంటి ఒత్తిడిని అయినా తట్టుకుని నిలబడేలా యోగా సహకరిస్తుందని వారన్నారు. ఈ యోగా కార్యక్రమంలో ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధి లాంటి రెవెన్యూ శాఖను మరింత పటిష్ట పర్చాలి

**రెవెన్యూ డే మహెూత్సవం సందర్భంగా జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం.**

**జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గులుకూరి బాపిరాజు.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాముల మేరకు శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నందు రెవెన్యూ భవన్ నందు రెవెన్యూ డే మహెూత్సవం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంలో ప్రజలకి ఏ విధమైన మెరుగైన సేవలు అందించాలి, మారుతున్న కాలంతో టెక్నాలజీ ఉపయోగించుకుని మరింత ప్రభావితంగా ఎలా పనిచేయాలి అన్న విషయం మీద చర్చించి ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధి లాంటి రెవిన్యూ శాఖ ను మరింత పటిష్ఠ పరచవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది అని హాజరు అయిన ప్రస్తుత మరియు మాజీ రెవిన్యూ ఉద్యోగులు అభిప్రాయం వెలిబుచ్చినారు. ఈ కార్యక్రమం జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగొలుగూరి బాపిరాజు, డిప్యూటీ తహసీల్దార్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ నందు సుదీర్ఘకాలం పనిచేసి సేవలు అందించిన పలువురు మాజీ రెవిన్యూ ఉద్యోగులను రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్, తూర్పుగోదావరి జిల్లా యూనిట్ తరపున సత్కరించడం జరిగినది.. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు గొలుగూరి బాపిరాజు, సెక్రటరీ కాంతి ప్రసాద్, ట్రెజరర్ శ్రీనివాసరావు, కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు రవి విక్రమ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి మక్సూద్ అలీ, గ్రామ రెవిన్యూ అధికారుల జిల్లా అధ్యక్షులు సానా శ్రీనివాస్ పలు మండలముల రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ ఎస్ ఏ జండా ఎగురవేసి ఉద్యోగులు రెవిన్యూ డే శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. తదుపరి రెవెన్యూ డిపార్ట్మెంట్ లో విశేషమైన సేవలందించి పదవీ విరమణ చేసిన వారిని సత్కరించడమైనది.

## జులై 9 జాతీయ సమ్మెకు కార్మికులు సిద్దపడండి - కేంద్ర కార్మికసంఘాల పిలుపు

### కార్మికులను బానిసలుగా మార్చేందుకే 4 లేబర్ కోడ్లు జిల్లా సదస్సులో వక్తలు

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ లోని టీచర్స్ హెూం నందు కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కచేరిపేట, సిఐటియు కార్యాలయం నందు జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా సిఐటియు అధ్యక్షుకు దువ్వ శేషాబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వరులు, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరి రాజు, ఎ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఏఐటీయూసీ నాయకులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కే ఆదినారాయణ, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కేవీ రామయ్య, బంగారు రాజేష్, నక్క లక్ష్మణ్, మీసాల చక్రవర్తి, సత్యనారాయణ, నిమ్మకాయల ఈశ్వరరావు, నక్క అప్పన్న, రాలిపూడి వెంకన్న, ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి గుబ్బల ఆదినారాయణమూర్తి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాగుల రఘువులు, గరగ దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్.ఎస్.యు.ఐ. విభాగంలోకి విద్యార్థులు

### కాంగ్రెస్ కండువా కప్పి తీర్థం ఇచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రెడ్డి



ప్రజాభూమి, రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డు రాజా థియేటర్ ఎదురుగా మున్సిపల్ కాలనీలో గల తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో తూర్పుగోదావరి జిల్లాలోనీ వివిధ కాలేజీలకి సంబంధించిన 95 మంది విద్యార్థులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మోటార్ సైకిల్ పై ర్యాలీగా వచ్చి కాంగ్రెస్ పార్టీ ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి విభాగంలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఎన్ ఎస్ యు ఐ లో చేరిన విద్యార్థులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ ఎన్.ఎస్.యు.ఐ. విభాగంలోకి విద్యార్థులను ఆహ్వానించారు. తూర్పుగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుగా ఎన్.ఎస్.యు.ఐ. నిలబడి వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించే అంతవరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షులుగా ముప్పిడి గోవింద్ అలియాస్ చెర్రీ, రాజమండ్రి రూరల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా సమర్థకుర్తి నాగ దుర్గారావు, రాజానగరం ఎన్.ఎస్.యు.ఐ. ప్రెసిడెంట్ గా వి. సత్య సాయిరాం అలియాస్ సాయి లను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కళాశాల నుండి వచ్చిన విద్యార్థులు ఎన్ ఎస్ యు ఐ జాయిన్ చేసుకున్నందుకు జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డికి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిల్డర్ బాబి కి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.



## కోనసీమ తిరుమల దర్శనానికి స్పీకర్ అయ్యన్నపాత్రున్నిఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యానందరావు..

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట

నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా, భక్తజన సందోహంతో అలరారుతున్న వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆహ్వానించారు. శుక్రవారం స్పీకర్ స్వగృహంలో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అయ్యన్నపాత్రుడికి ఎమ్మెల్యే బండారు అందజేశారు.

## ఉప్పలగుప్తం తహశీల్దార్ దివాకర్ కు ఉత్తమ సేవా అవార్డు

ప్రజాభూమి అమలాపురం



రెవెన్యూ డే దినోత్సవం సందర్భంగా అమలాపురం కలెక్టర్ కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల లో ఉప్పలగుప్తం తహశీల్దార్ వాసా దివాకర్ కు ఉత్తమ సేవా అవార్డును కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అందజేసారు. రెవిన్యూ శాఖలో ముప్పయి సంవత్సరాలుగా సేవాదృక్పదంతో పనిచేస్తు అనేక సేవలందించి ప్రజల మన్నలను పొందుతు రెవెన్యూ ఉద్యోగుల సంఘంలో అనేక పదవులు నిర్వహించి ఉమ్మడి రాష్ట్రంలో అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయి పదవులు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర ఉద్యోగుల జె ఎ సి చైర్మెన్ గా వ్యవహరిస్తు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టి కి తీసుకు వెళ్లి పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన సేవలకు గుర్తుగా సత్కరించి మెమెంటో ప్రసంసా పత్రం అందజేసారు. ఈసందర్భంగా ఉద్యోగసంఘాలు ఆయనను అభినందించారు.

## ప్రధాని నరేంద్ర మోడీ, కంబాల శ్రీనివాసరావుతోనే మా ప్రయాణం...

### గాదెలపాలెం గ్రామస్తులు...

### బీజేపీలో చేరికలపై చేస్తున్న దుష్ప్రచారంపై గ్రామస్తులు వివరణ

ప్రజాభూమి గోకవరం :



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, విశ్వహిందూ దర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావుతోనే మా ప్రయాణం సాగుతుందని, గోకవరం మండలం గాదెలపాలెం గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అలాగే కంబాల శ్రీనివాసరావు చేస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక, ప్రజాసేవ కార్యక్రమాలకు ఆకర్షితులై వారితో కలిసి నడవాలనే నిర్ణయించుకుని, గత సోమవారం గాదెలపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కండువాలు కప్పుకుని, భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. కొందరు వ్యక్తులు తాము బీజేపీలో చేరడంపై చేస్తున్న దుష్ప్రచారంపై వారు మండిపడ్డారు. ఎవరైతే దుష్ప్రచారం చేస్తున్నారో వారే తమచేత అవిధంగా మాట్లాడించారని తెలిపారు. బీజేపీలో చేరితే లోన్స్ రావంటూ పలు బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ఏది ఏమైనాప్పటికీ తాము బీజేపీలోనే ఉంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కంబాల శ్రీనివాసరావు వెంటే నడుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేశాల నరేష్, కందేపల్లి నాగమణి, మడ్డి వెంకటలక్ష్మి, పీత గుణలక్ష్మి, పీత రామయమ్మ, పీత కుమారి, పిల్లి వెంకన్న, పిల్లి మంగా, ఓశెట్టి సునీత, ఓశెట్టి దుర్గాప్రసాద్, ఈక నాగేశ్వరరావు, ఈక లక్ష్మి, చిట్టీమణి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ఆరోగ్య యాత్ర అనే నినాదంతో విశాఖపట్నం తరలి వెళ్లిన వైద్య ఆరోగ్య సిబ్బంది.

### యోగేంద్ర బస్సులకు పచ్చ జెండా ఊపిన జిల్లా ఇమ్మ్యూనైజెషన్ అధికారి డాక్టర్ పి కోమల

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



విశాఖపట్నంలో శనివారం జరిగే యోగాంధ్ర విశాఖపట్నం కార్యక్రమమునకు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశాల మేరకు జల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా కె . వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి 2 బస్సుల లో 72 మంది వైద్యా సిబ్బందిని పంపడం జరిగిందనీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె. వెంకటేశ్వర రావు తెలిపారు. స్థానిక డీ ఎమ్ హెచ్ వో కార్యాలయం వద్ద నుంచి శుక్రవారం ఉదయం విశాఖపట్నం బయలుదేరిన వాహనాలకు డాక్టర్ కోమలి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమము జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి డాక్టర్. పి . కోమల, డీపీఎమ్వో డా . శ్రీవల్లి, ఇన్చార్జి డిప్యూటీ డి ఎమ్ హెచ్ వో డాక్టర్ కే సుధాకర్ తదితరులు జెండా పూపి ప్రారంభించడం జరిగిందన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు పాల్గొనే కార్యక్రమమునకు జిల్లా నుంచి 24 మంది వైద్యులు, 24 మంది స్టాఫ్ నర్సులు, 24 మంది ఫార్మసిస్టులు పాల్గని జిల్లా తరుపున మెడికల్ క్యాంపులు నిర్వహిస్తారని తెలియ చేశారు. అదేవిధంగా జిల్లా వైద్య శాఖ తరుపున శనివారం ఏకేసి కాలేజీ హ్యాపీ స్ట్రీట్ వద్ద జరిగే యోగాంధ్ర కార్య క్రమమునకు అందరు ఆరోగ్య సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని డి ఎమ్ హెచ్ వో డా కె వెంకటేశ్వర రావు కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో సత్య కుమార్ నల్లూరి, డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్టు సుధీర్, సి హెచ్ వో శర్మ, ఎంపీ హెచ్ ఈ వో బాపి రాజు, మూర్తి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖలన్నింటిలో రెవెన్యూ శాఖ తల్లి వంటిది: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రభుత్వ శాఖలన్నింటిలో రెవెన్యూ శాఖ తల్లి లాంటిదని రెవెన్యూ శాఖ కు 45 రకాల ప్రభుత్వ శాఖలతో నిత్యం అను బంధం ఉంటుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు శుక్రవారం రెండవ రెవె న్యూ డే దినోత్సవ వేడుకలు స్థానిక కలెక్టర్ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముం దు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని.,238 ఏళ్ల తర్వా త ఏపీలో రెవెన్యూ డే ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు రెవెన్యూ దేను మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు మాదిరిగా నిర్వహించు కోవడం జరుహుతుందన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారా లు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీక రణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. . విధి నిర్వహ ణలో ఉత్తమ విశిష్ట సేవలందించిన 44 మంది ఉద్యోగులకు, కమాండే షన్ ధృవపత్రాలు మెమెం టోలు బహుక రించా రు. 18 మంది పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి మాట్లాడుతూ రెవెన్యూ క్రీడలు తో ప్రోత్సహించడం, రెవెన్యూ కేర్ పేరిట ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం ప్రజాస్వామ్యంలో రెవి న్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతీ రెవిన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొం దించుకొని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవె న్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేం దుకు సిద్ధం అవుతుందన్నారు. అసాధారణ అధికారాలు కలిగిన రెవెన్యూ బోర్డు దీనిని నిర్వహించేద న్నారు. కలెక్టర్ జిల్లాలో వాస్తవిక చక్రవర్తిగా ఉండేవారన్నారు. పలువురు రెవెన్యూ ఉద్యోగులు ప్రసంగిస్తూ రెవెన్యూ ఉద్యోగులు ప్రజాభిముఖ పాలన, సత్వర స్పందన వంటి విలువలనుసరించి పని చేయాలన్నారు ప్రభుత్వం రెవెన్యూ పై ఉంచిన నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా ఉద్యోగులు సమగ్రంగా, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయగలిగితేనే ఈ వేడుకలు సార్థకం అవు తాయన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి జి మమ్మీ, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, రెవెన్యూ శాఖ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసరావు తాసిల్దార్లు వికాస జిల్లా మేనేజర్ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆసనం, శ్వాస ప్రక్రియ, ధ్యానం మూడు కలగలసిన గొప్ప సాధన యోగా: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

### యోగా సాధన ను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోదీ : ఎమ్మెల్సీ సోము వీర్రాజు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





ఆసనం, శ్వాస ప్రక్రియ, ధ్యానం మూడు కలిపి యోగా లో ఉండడం మంచి విషయమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నా రు. శుక్రవారం గోదావరి మహా పుష్కర వనం దివాన్ చెరువు వద్ద అటవీ శాఖ వారి ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి యోగాంధ్ర సా ధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా పై ఒక రోజుకే పరిమితం కాకుండా, ప్రభుత్వం ప్రతిరోజు ప్రతి ఒక్క రికి అవగాహన కల్పిస్తోందని, మనందరి జీవితాల్లో యోగ ఒక భాగమై ఉండాలని తెలిపారు. ప్రతి డిపార్ట్మెంటు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు యోగ ప్రాక్టీషనర్లు, కొత్తగా యోగాపై అవగాహన కల్పించుకునే ఉ త్సాహంతో నమోదు చేసుకు న్న ప్రజలు, యోగ పై అవగా హన కల్పించడం జరిగింది అన్నారు. ఒక నెలపాటు ఇంటర్నేషనల్ యోగా దినోత్స వం క్యాంపెయిన్ ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించ దం జరిగిందని తెలిపారు. రాష్ట్రమంతా రెండు కోట్ల మం ది ప్రజలకు యోగ పై శిక్షణ ఇ వ్వడం జరిగిందని తెలిపారు. యోగా శిక్షణ ద్వారా అందరూ మంచి ఫలితాలు సాధించి అర్హ త పొందాలన్నారు. సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి ఆక్సిజన్ ఇవ్వాలి అనే ఉద్దేశంతో గతం లో రాష్ట్రాల్లో కొన్ని జిల్లాలను ఎంపిక చేసి 2014 వ సంవత్స రం లో ఐదు కోట్ల రూపాయల తో అటుకు శాఖ లో గోదావరి పుష్కర వనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుష్కర వనంలో మంచి ఆక్సిజన్ ఇచ్చే మొక్కలను పెంచుతూ పుష్కర వనం లో ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రజలందరూ ఆరోగ్యంగా, శాంతియుతంగా ఉండాలని యోగ పై ప్రతి ఒక్కరూ అవగా హన కల్పించుకోని, ప్రతి ఒక్క రూ యోగా చేసే విధంగా చర్యలు తీసుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కన్సర్వే టివ్ ఆఫ్ ఫారెస్ట్ మూర్తి, మాట్లాడుతూ ప్రపంచానికి అవసరమైన యోగా ని ప్రజలందరికీ ఒక బహుమతిగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి , జిల్లా అటవి అధికారి వి. ప్రభాకరరావు , ఈ యోగా సాధన కార్యక్రమం లో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఫారెస్ట్ అకాడమీ సభ్యులు, పిడి డీఆర్ డిఏ ఎన్ వి వి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో ద్వాక్రా మహిళలు, ప్రభుత్వ సంగీత కళాశాల మల్లాది నరసింహారావు బృందం గీతాలాపన చెయ్యడం జరిగింది.

## యోగాసనాల సాధన ప్రపంచం అంతా అనుచరించడం మనదేశానికే గర్వకారణం

### జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



భారతీయ వారసత్వ సంపద అయిన యోగా సనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుస రించడం మన దేశానికి ఎంతో గర్వకారణమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక కలెక్టర్ కార్యక్రమంలో పాత్రికేయు ల సమావేశం నిర్వహించి యోగా దినోత్సవ వేడు కల నిర్వహణతీరుతెన్ను లను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిని ఒప్పిం చి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించి పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. 11వ అంత ర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న యోగాసనాలు గూర్చి తెలియజేశారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, వైభవంగా నిర్వ హించేందుకు జిల్లా యం త్రాంగం ఇప్పటికే 4,650 వేదికలలో సుమారు 8 లక్షల మంది పాల్గొని శిక్షకుల ద్వారా యోగా సనాలు వేసేందుకుసిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో స్థానిక కిమ్స్ వైద్యశాల నందు సుమారు 5 వేల మంది తో యోగాసనాలు ఉదయం 7 నుండి 8 గంటల మధ్య వేయిం చడం జరుగు తుంద న్నారు నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే వారికి యోగాసనాలు దివ్య ఔషధం వంటివ న్నారు. ఆరోగ్యకరమైన సుఖమైన సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి భావిత రాలకు వారసులుగా నిలవాలన్నారు. ఇ ప్పటికే జిల్లాలో దేవాల య బీచ్ పర్యాటక ప్రాంతాలలో యోగ ఆచరణ కార్యక్రమాలు ప్రతిరోజు ఒక ఇతివృత్తం తో యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

## కోనసీమ లో రైల్వే లైన్ ను పరిశీలించిన ఎంపీ హరీష్ మాధుర్

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం శానిపల్లంక వద్ద కోనసీమ రైల్వే లైన్ కోసం జరిగిన పనులను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. రైల్వే లైన్ లో భూములు ఉన్న రైతులతో సమావేశమయ్యారు. బాధిత రైతులకు న్యాయం చేసి రైల్వే లైన్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. రైల్వే లైన్ కోసం కోనసీమలో ఉన్న నదులలో దాదాపుగా పిల్లర్స్ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని తెలిపారు. వీటిపై నిర్మించే సూపర్ స్ట్రక్షర్ నిర్మాణానికి రైల్వే శాఖ టెండర్ పిలిచిందని కాంట్రాక్టు అవార్డు కూడా ఖరారు అయ్యిందని చెప్పారు. ఈ పనులు చేసేందుకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకు దృష్టి సారించామని హరీష్ వివరించారు. భూ సేకరణకు ఉన్న అడ్డంకులను ప్రక్రియ కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అమలాపురంలోని ఎంపీ నివాసం వద్ద సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో హరీష్ సమావేశం నిర్వహించారు. రైల్వే పనులు పూర్తి చేయడానికి రెవెన్యూ అధికారుల పూర్తి సహకారం చేస్తారని అలాగే తన వైపు నుండి కూడా పూర్తి సహకారం ఉంటుందని రైల్వే శాఖ అధికారులకు ఎంపీ హరీష్ బాలయోగి వివరించారు. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎ బద్దయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి అర్జున్ రావు పాల్గొన్నారు.

## కోకో రైతులు నుంచి ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం

### వినతుల స్వీకరణ కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ 7995367797

### 1140 మంది కోకో రైతులు నుంచి అదనంగా మరో 331 మెట్రిక్ టన్నులు కొనుగోలుకు ఆదేశాలు

### జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా లో 546 మంది రైతుల నుంచి 250 .17 టన్నుల కోకో గింజల సేకరణ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి వివరాలు తెలియచేస్తూ, తూర్పు గోదావరి జిల్లాలో కోకో పంట పండించే రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో కొనుగోళ్లు చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో తహసిల్దార్, హార్టికల్చర్ ఇతర అధికారులు, సిబ్బంది తో కూడిన ప్రత్యేక బృందాలు క్షేత్ర స్థాయిలో పర్యటించి కోకో రైతులు పండించిన పంటల వివరాలు సేకరించడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో 1,140 మంది రైతుల వద్ద 331 మెట్రిక్ టన్నులు కోకో పంటలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ అదనపు మొత్తంతో కలిపి జిల్లా వ్యాప్తంగా 1500 మంది రైతుల ద్వారా 531 మెట్రిక్ టన్నులు కోకో దిగుబడి సాధించడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో ఇప్పటి వరకు 546 మంది రైతుల నుంచి 250 .17 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కోకో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడం కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో హార్టికల్చర్ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు.

వాస్తవ సాగు దారుల నుంచి కోకో దిగుబడులను రైతుల నుంచి ఈ నెలాఖరు లోపు పూర్తిగా సేకరించనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. కోకో కంపెనీలు కిలో రూ.450 కి కొనుగోలు చేయడం జరుగుతుందని, వాటికి అదనంగా కిలో కు రూ.50 లు కంపెనీకీ చెల్లింపులు చేస్తున్నా మన్నారు . తద్వారా కిలో ఒక్కంటికి రూ.500 లు చొప్పున రైతుకు కంపెనీ ద్వారా చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన సరుకును జూన్ 30 వ తేదీలోగా సేకరించాలని అధికారులకి లక్ష్యం నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. వినతుల స్వీకరణ కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ 7995367797 ను అందుబాటులో ఉంచామన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినతులు నేరుగా లేదా ఫోన్ ద్వారా తెలియ చెయ్యవచ్చు నని పేర్కొన్నారు.







## బ్రహ్మంగారిమఠంలో కానుకలు, హుండీల ద్వారా వచ్చిన ఆదాయం



ప్రజాభూమి బ్రహ్మంగారిమఠం

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో హుండీల లెక్కింపు కార్యక్రమం కడప జిల్లా ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో స్వామివారికి భక్తులు కానుకల ద్వారా హుండీ లలో వేసిన ఆదాయం లక్షలు 31,45,884 రూపాయలు నగదు,13 గ్రాములు బంగారం,280 గ్రాములు వెండి వచ్చినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో మఠం పూర్వపు పీఠది పతి కుమారులు, బ్రహ్మయ్య స్వామి, దత్తత్రేయ స్వామి, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భాకరాపేట లో ద్విచక్ర వాహనాలు తనిఖీ
### ఒంటిమిట్ట సర్కిల్ టీ ఇన్స్పెక్టర్ బాబు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

మండలంలోని కడప- చెన్నై జాతీయ రహదారి భాకరాపేటఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన శుక్రవారం సాయంత్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మీ ప్రాణాలు కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎవరైనా ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని కావున ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్న బాధితులు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలం కొండ మాచు పల్లె గ్రామ నివాసి మేరువ సుబ్బరాయుడు కి సీఎం రిలీఫ్ ఫండ్స్ 82095-00 రూపాయలు చెక్కును కొండ మాచు పల్లెగ్రామ కమిటీ అధ్యక్షుడు సాదు శ్రీనివాసులు రాజంపేట పార్లమెంట్ పద్మశాలి సాధికార కమిటీ అధ్యక్షులు ఆలూరి వెంకట సుబ్బయ్య టిడిపి యూత్ సోమ వెంకటరమణ మేరువ సుబ్బరాయుడు బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు.

## తపస్య జూనియర్ కాలేజీ విద్యార్థి బెంగళూర్ హాకీ సెంటర్‌కు ఎంపిక



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోనీ తపస్య జూనియర్ కాలేజిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం. గంగా చైతన్య బెంగళూరులోని సాయిహాకీ సెంటర్ కు ఎంపిక అయ్యాడని తపస్య కాలేజ్ కరస్పాండెంట్ ఏ. చంద్ర ప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా బెంగళూరులోని సాయి హాకీ సెంటర్ కు తమ కాలేజీకి చెందిన విద్యార్థి ఎంపిక కావడం పట్ల తపస్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవిశంకర్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తపస్య కాలేజీ కరస్పాండెంట్ ఏ చంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గంగా చైతన్య హాకీలో ముందు ముందు మంచి ప్రతిభ కనబరిచలని ఆకాంక్షించారు. తపస్య జూనియర్ కాలేజీ చదువుతోపాటు క్రీడారంగంలో మంచి ప్రతిభ కనబరుస్తున్నందుకు గర్వంగా ఉందని తెలియజేశారు. గంగా చైతన్య ఎంపిక కావడం పట్ల తపస్య కాలేజీ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం లోని స్టేట్ బ్యాంక్ (మెయిన్) లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ వ్యవస్థాపకులు కామ్రేడ్ తారక్ నాథ్ 21 వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్బంగా 10 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు లోకల్ సెక్రటరీ లు మహమ్మద్ రఫీ,అన్వేష్ రెడ్డి, జిలాని బాషా, గంగాధర్ రావు,ఓబులేసు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తారక్ నాథ్ బ్యాంక్ ఉద్యోగులకు, వినియోగదారులకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో విజయలక్ష్మి, శిరీష, శ్రీలేఖ, మౌనిక, రాఘవేంద్ర రెడ్డి, రాజశంకర్ రెడ్డి, చాంద్ బాషా, మనోజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన తహశీల్దారులకు సన్మానం
### ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోనితహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రిటైర్డ్ అయిన తాసిల్దారులను దుశ్శాలువాలతో పూలహారాలతో సత్కరించారు .ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవోఎంఎస్ నెంబర్ 532 తేదీ 4- 6 -2025 ను రెవిన్యూ శాఖలో రెవెన్యూ దినోత్సవం ప్రతి సంవ త్సరం జరుపుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అన్నారు . సదరు జీవో మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవిన్యూ దినోత్సవంజరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందన్నారు. ఈ రెవెన్యూ దినోత్సవ జరుపుకొనుటకు మూలం, అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో 1786 జూన్ 20వ తేదీన రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. సదర్ బోర్డు ఏర్పడి ఇప్పటికీ 239 సంవత్సరాలు అయిన సందర్భంగా జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది అన్నారు. అందుకు గుర్తుగా ఈ జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ రెవెన్యూ శాఖలో మొత్తంగా 64 రకాల సేవలను ప్రజలకు అందచేయడం జరుగుతుంది అన్నారు. ఈ సేవలతో రెవెన్యూ శాఖ ఎప్పుటికప్పుడు ప్రజలతో, రైతులతో నిరంతరం మమేకమై ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రత్యక్షంగాను పరోక్షంగా సేవలు అందిస్తున్నది అన్నారు.రెవెన్యూ శాఖ ప్రతి శాఖ తో సమన్వయం చేసుకుంటూ తలలో నాలుకలాగా రెవెన్యూ శాఖ మెలుగుతున్నది అన్నారు. కావున జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవం జరుపుకోవడం ఎంతో శుభపరిణామం అని తహశీల్దార్ మహమ్మద్ నజీర్ అన్నారు. ఈ రెవెన్యూ దినోత్స వం రోజున రెవెన్యూ ఉద్యోగులలోఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు సన్మానం చేయడం జరిగిందన్నారు.అలాగే రిటైర్డ్ అయినా రెవెన్యూ ఉద్యోగులకు కూడా వారు చేసిన సేవలకు గుర్తుగా సన్మానించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ భారతీయుల దిన చర్యలో భాగం కావాలి

## ప్రపంచ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయండి
### పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

నేడు జరగబోయే ప్రపంచ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని, మారిన ఆహారపు అల వాట్లు, జీవనశైలి నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉదయం పూట యోగాసనాలు సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తుం దని ఆయన తెలిపారు. ప్రస్తుత యాంత్రీకరణ జీవితంలో దీర్ఘకాలిక రుగ్మతల నుంచి ఉపశమనం లభించడానికి యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుంద ని అన్నారు. నిపుణుల పర్యవేక్షణలోనే యోగాసనాల సాధన చేయాలని, తద్వారా ఆయుష్షు ప్రమాణాలు పెంచుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని చరిత్రలో నిలిపేలా విశాఖ పట్నం వేదికగా ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవం తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## యోగాంధ్రను జయప్రదంచేయండి
### టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నాయుడు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద శనివారం ఉదయం 6 గంటలకు జరగనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు తెలిపారు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పనిసరి హాజరుకావాలని ప్రపంచ యోగా దినోత్సవం కి బ్రాండ్ అంబాసిడర్ గా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారు వేగవంతమైన జీవన విధానంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనారోగ్యంలో ప్రజలు పడుతున్నారని ప్రపంచ యోగ దినోత్సవం యోగాంధ్రగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక యోగ కార్యక్రమాన్ని చేపడుతున్నారు నేడుఒంటిమిట్టలో జరిగే యోగ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఒంటిమిట్ట మండల ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నారు యోగాంధ్ర కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలి కోరడమైనది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లె లో అవోపా, అవోపా మహిళా విభాగ్ మరియు కడపకు చెందిన సుధా టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహించామని అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్, అవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం వేంపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కల్యాణ మండపంలో నిర్వ హించిన ఈ వైద్య శిబిరంలో కడపకు చెందిన ప్రముఖ సంతాన సాఫల్య నిపుణురాలు డా. సామసుధ దాదాపు 53 మందికి స్త్రీలకు సంబంధించిన గైనిక్ సమస్యలకు ఉచితంగా వైద్యం అందించారని తెలిపారు. అనంతరం తగిన మందులు ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు. అవోపా ద్వారా నిర్వహిస్తున్న వివిధ సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని అవోపా కార్యవర్గ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గం, అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## యోగాంధ్ర ర్యాలీనీ ప్రారంభించిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీవో వీర కిషోర్



ప్రజాభూమి బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారిమఠం మండల ప్రజా పరిషత్ భవనం నుండి శుక్రవారం యోగాంధ్ర ర్యాలీ నీ ప్రారంభించిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీవో వీర కిషోర్, ఎ.ఓ మల్లికార్జున ప్రారంభించి, మఠం ఐదు రోడ్ల కూడలిలో గర్ల్స్ హైస్కూల్ మరియు బాయ్స్ హైస్కూల్ విద్యార్థుల లతో ఉపాధ్యాయుల పర్య వేక్షణలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డా .పల్లా.మహేష్ యోగ మాస్టర్ ట్రైనర్ పత్తి.సురేష్ అన్ని పంచాయితీ సెక్రటరీ లు మరియు జిల్లా పరిషత్ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు, (బాలుర &బాలికల) విద్యార్థులు పెద్ద యెత్తున పాల్గొన్నారు..

## ఘనంగా రెవెన్యూ శాఖ దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి, వేంపల్లె

రైతుల, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారుల కృషి అమోఘమైనదని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ శాఖ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం సీనియర్ రిటైర్డ్ వీఆర్వోలను శాలువ , పూలదండలతో తహశీల్దార్ హరినాద్ రెడ్డి సన్మానించారు. ఆయా ప్రాంతాల్లోని రెవెన్యూ సమస్యలను వీఆర్వోలు పరిష్కరించడం కోసం సాయశక్తులా కృషి చేయాలని తహసీల్దార్ హరినాథ్ రెడ్డి వీఆర్వోలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల రెవెన్యూ అధికారులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల, ప్రజల నిరంతర సేవలో రెవెన్యూ శాఖ ముందుంటుందని అన్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం కోసం సాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గిరిజ, లోకేష్ ,గంగయ్య , రవీంద్రా రెడ్డి, యుగంధర్, గోగుల కొండయ్య, ఓబయ్య, ఈశ్వరయ్య , రామాంజనేయులు, కొండయ్య, సుబ్బ రాయుడు, బషీర్ బాబా, శంకర్ రెడ్డి, రాఘవేంద్ర, భరత్, సురేష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు వారదిగా రెవెన్యు శాఖ విధులను నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్. డా ఎస్ వెంకటేశ్వర్




ప్రజా భూమి ,తిరుపతి

ప్రజలతో మమేకమై విధులను నిర్వహించాలని రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ పిలుపు నిచ్చారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలో రెండవ రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల తో కలసి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రెవెన్యూ డే సందర్భంగా నేడు రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండలాల వ్యాప్తంగా రెవెన్యూ డేసెలబ్రేషన్నిర్వహించుకుంటున్నామన్నారు. రెవెన్యూ శాఖ అన్ని శాఖలతో పోలిస్తే ప్రాధాన్యత ఉన్న శాఖ అని, ప్రతి కలెక్టర్ కూడా రెవెన్యూ శాఖతో నే ముడి పడి ఉంటారన్నారు.రెవెన్యూ శాఖ అంటే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పి%శీ%చుకుంటూ ఇబ్బందిపెడుతున్నారనే అపోహ ప్రజలలో ఉన్నదని,అందులో మన శాఖ పై అలాంటి అపోహలు రాకుండా చూడాలన్నారు.ప్రతి రెవెన్యూ అధికారి రెవెన్యూ శాఖకు గౌరవాన్ని తెచ్చేలాపని చేయాలన్నారు. రెవెన్యూ కార్యాలయానికి విచ్చేసే ప్రతి ఒక్కరిని గౌరవంగా పలకరించాలన్నారు. వన్ ఫైల్, వన్ లైఫ్ అనే నినాదంతో రెవెన్యూ శాఖ పనిచేయాలని, పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి అంశంలో ముడిపడిన శాఖరెవెన్యూ శాఖ అని అన్నారు. కావున పేద ప్రజల పట్ల జాలి దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. మన అందరికీ కూడా రోజు వారి ఒత్తిడులు ఉంటాయని,ప్రభుత్వానికి, ప్రజలకి మనం ఒక వారధి లాగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.నన్ను కలవడానికి వచ్చే ప్రతి పిటీషనర్ సమస్య నేను వింటానని, అదివారికి కొంత మేరకు ఊరట నిస్తుందని, వారి సమస్యను తెలియజేయడానికి వారు ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారన్నారు. వారి సమస్యను వినడానికి వారి కోసం ప్రతి ఒక్కరు ఒక నిమిషం సమయం కేటాయించాలన్నారు.ప్రజా సమస్యలపై వారంలో కనీసం క్షేత్ర స్థాయిలో ఒకరోజు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తే ప్రజలు రెవెన్యూ శాఖను గౌరవిస్తారన్నారు. రెవెన్యూ శాఖలో ఫైళ్లను సక్రమమైన మార్గంలో పంపిస్తే త్వరితగతిన పనులు పూర్తి అవుతాయని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ పరమైన సేవలను ప్రజలకు అందించాల్సి ఉందన్నారు.అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ కు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు.రెవెన్యూ శాఖపై ప్రజలలో ఎటువంటి చులకన భావం ఏర్పడకుండా గౌరవం పెరిగేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిపై వుందన్నారు. క్రింది స్థాయి అధికారి నుండి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ వారి బాధ్యత మేరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సమస్యలపై వచ్చు ప్రజలకు వారి సమయం వృధా కాకుండా, కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారికి నిర్దేశిత సమయం కేటాయించి ఆ సమయంలోపు సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి సానుకూలంగా స్పందించాలన్నారు. సమస్య మన పరిధిలో లేనిది అయితే పై అధికారులకు పంపడం జరుగుతుందని వారికి సావధానంగా వివరించాలన్నారు. తద్వారా ప్రజలు సంతృప్తి చెందేలా రెవెన్యూ సిబ్బంది ప్రవర్తించాలన్నారు.చివరగా మహాత్మా గాంధీ గారు చెప్పిన విధంగా మార్పు అనేది వ్యవస్థలో ఆశించకుండా మన నుండే మార్పు మొదలవ్వాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ కి సంబంధించిన సమస్యలన్నింటిని రెవెన్యూ సిబ్బంది ఎటువంటి జాప్యం లేకుండాచేయాలన్నారు. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సమస్యను మనదిగా భావిస్తూ పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. విలేజ్ రెవెన్యూ అధికారి నుండి మండల, డివిజన్ జిల్లా స్థాయి అధికారి వరకు రెవెన్యూ శాఖ కు మంచి పేరు తీసుకు వచ్చేలా ప్రతి ఒక్కరూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వారు చేసే సేవలను గుర్తించి జూన్ 20 వ తేదీని రెవెన్యూ దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు.

రాష్ట్ర సెక్రటరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ


రెవిన్యూ ఉదోగులకు శిక్షణ అవసరం అని, తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ గారి ఉత్తర్వులను తూచా తప్పకుండా పాటించి ప్రజల సమస్యలను త్వరగా తీర్చి ప్రజలకు మెరుగైనసేవలు అందించాలని తెలిపారు.

పలువురు తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. మా విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కరించే దిశగా మా వంతు కృషిచేసి వారి మన్ననలు పొందుతామన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు ఎటువంటి అపకీర్తి తీసుకురామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్, శివశంకర్ నాయక్,ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారి అరుణ్ కుమార్, సి పి ఓ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిఆర్ఓ బాబయ్య, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, జిల్లా కలెక్టరేట్ రెవిన్యూ సిబ్బంది, జిల్లాలోని తహసీల్దార్లు, రిటైడ్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
జనరల్

## ఉపవిద్యాశాఖాధికారిగా మామిళ్ళపల్లి శ్రీనివాసులు బాధ్యతలు..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పొదిలి మండల విద్యాశాఖాధికారిగాపనిచేస్తూ..పూర్తి అదనపు భాధ్యతలతో మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా ఈరోజు బాధ్యతను స్వీకరించారు..ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ విద్యాశాఖ బలోపేతానికి. నాణ్యమైనవిద్యనుఅందించేందుకు కృషి చేస్తానని తెలిపారు..డివిజన్ స్థాయిలోని వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు.. బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి.. వి.శ్రీదేవి..వై.వి సుబ్బారెడ్డి యం.సుధాకర్. రామాంజనేయరెడ్డి. .మార్కాపురంమండల విద్యాశాఖాధికారి రాందాస్నాయక్ ..కె.శర్వాణి.. బాలుర ఉన్నత పాఠశాలఉపాధ్యాయులు ఓ.వి.వీరారెడ్డి. సైమన్..రవిశేఖర్.. రమేష్ రెడ్డి పండిత పరిషత్ రాష్ట్ర భాధ్యులు రవిచంద్ర తదితరులు వారిని కలిసి అభినందించారు.

## మార్కాపురంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ దినోత్సవాన్ని మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో విశిష్టంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ బి. సహాదిత్ వెంకట త్రివినాగ్ నేతృత్వంలో రెవెన్యూ ఉద్యోగులతో కూడిన ర్యాలీ కార్యాలయం నుండి ప్రారంభమై గడియార స్థంభం వరకు కొనసాగింది. మానవహారం నిర్వహించి ఈ కార్యక్రమంలో "రెవెన్యూ సేవ అంటే రైతులకు సేవ" అనే నినాదంతో, శ్లోకాలతో కూడిన ప్లకార్డులు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉద్యోగుల సన్మానం, పుస్తక ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రజల్లో రెవెన్యూ వ్యవస్థపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లిలిస్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ నాయకులు కామ్రేడ్ వై తారకనాద్ 21 వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం పట్టణ స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు7 నిరుపేదలకు,వృద్దులకు, వికలాంగులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం లో హోంగార్డు గా విధులు నిర్వహిస్తున్న సి. హెచ్. కాశయ్య సహకారంతో స్టేట్ బ్యాంక్ మార్కాపురం యూనియన్ నాయకులు షేక్ గౌస్ బాష, కొత్తేర్వ కాశిరెడ్డి, టీ.చంద్రకాంత్, పి.ఫణీంద్ర, బి. గీతాంజలి, షేక్ మస్తాన్ వలి, జి. రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ నాగూర్ షరీఫ్ మరియు కె. రాఘవేంద్ర , షేక్ అక్బర్ వలి పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక వేడుకలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం నందు ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఇందులో ముఖ్యఅతిథిగా మార్కాపురం డివిజన్ నూతన ఉప విద్యాశాఖ అధికారి శ మామిళ్ళపల్లి శ్రీనివాసులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ఇందులో స్కౌట్ విద్యార్థులకు చక్కగా యోగ కు సంబంధించిన నినాదాలతో స్కౌట్ మాస్టర్ సయ్యద్ సమీఉల్లాః బాష తర్ఫీదునిచ్చారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రపంచ యోగా దినోత్సవము సందర్భముగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యోగా గురుజీలకు, వాసవి యన్లకు, బంధు మిత్రులకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా దినోత్సవములో పాల్గొని యోగాను అభ్యసించి ప్రతిరోజు యోగా చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని, యోగా చేయడం వలన శారీరక సమస్యలనుండి లబ్ధి పొంది,శారీరకముగా పరి పుష్టిగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. కావున నేడు గవర్నమెంట్ వారు జరుపబోయే యోగా దినోత్సవములో ప్రతి ఒక్కరూ పాల్గొనగలరని కోరుకుంటున్నాను మార్కాపురం, మీ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

## మద్దినాయనపల్లి లో వేరుశనగ విత్తనాలుపంపిణీ..!

ప్రజాభూమి, చంద్రగిరి



నియోజకవర్గం వర్గ పరిధిలోని, పాకాల మండలం, మద్దినాయనపల్లి పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో వేరుశనగ విత్తనాలను టిడిపి నేత ఆనంద్,వ్యవసాయ అధికారి హరిత,స్థానిక నాయకుల చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది.వేరుశనగ విత్తనాలు కావలసినవారు సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విలేజ్ అసిస్టెంట్ స్వాతి,గ్రామ కమిటీ అధ్యక్షులు జాన్నె ఆనంద్,పాకాల మండలం తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ పల్గుణ కుమార్,శివయ్య నాయుడు,రాజయ్య ,చంద్రశేఖర్ ,వీరాంజనేయులు,రూపేంద్ర,పాల్గొన్నారు.

## ఘనంగా రెవిన్యూ డే వేడుకలు
## రైతులకు న్యాయం చేసేందుకే రెవెన్యూ శాఖ సేవలు: తహసీల్దార్

ప్రజా భూమి, రామచంద్రపురం




రెవెన్యూ డే వేడుకలు శుక్రవారం తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలో ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా మండల తహసీల్దారు మాట్లాడుతూ %-% "నేను ఇక్కడికి వచ్చినప్పటి నుంచి సుమారు 300 రైతుల కొటేషన్ ఫైలు పెండింగ్‌లో ఉండేవి. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాను. ప్రస్తుతం ఏ రైతు కూడా తన సమస్యతో రావాల్సిన అవసరం లేకుండా పరిస్థితిని అందుబాటులోకి తెచ్చాను" అని తెలిపారు.అలాగే, "ప్రతి ప్రభుత్వ సేవలలో మొదటిగా రైతులకు సంబంధించి స్పందించాల్సింది రెవెన్యూ కార్యాలయమే. కాబట్టి రైతులకు న్యాయం జరగాల్సిందే. వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరుగకుండా చూస్తాం. ఇదే మా కర్తవ్యం, ఇదే మా నిబద్ధత," అని తహసీల్దారు స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయుటలో దైవ సేవ ఉంటుంది: కన్వీనర్ నామా ప్రసాద్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రోగులకు సేవ చేయుటలోనే దైవ సేవ ఉంటుంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సేవాసమితి తరపున ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సహాయకులకు 380 మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను వైద్యులు,నర్సుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు పంపిణీ చేశారు.తదుపరి కన్వీనర్ నామా ప్రసాద్ మాట్లాడుతూ, దాతల సహాయ సహకారములతోనే గత కొన్ని సంవత్సరాలుగా ఈ సేవలను కొనసాగించడం మాకెంతో సంతృప్తితో పాటు సంతోషంగా ఉందని వారు తెలిపారు.నేటి ఈ కార్యక్రమానికి దాతగా కాకి ఉపేంద్రనాథ్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టపర్తి సత్యసాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తిగా గల దాతలు సెల్ నెంబర్ 9966047044కు గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ,శ్రీ సత్య సాయి సేవ సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకం అవుతుందని తెలిపారు.గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని పేదలకు ఈ బోధన సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలు, పట్టణ ప్రముఖులు ముందుకు రావాలని వారు కోరారు. తదుపరి శ్రీ సత్య సాయి సేవ సమితి వారికి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తరపున కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## తారక్ నాథ్ బ్యాంకుకు చేసిన సేవలు మరువరానివి: ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఎస్బిఐ-ఎస్ యు ఎ సి లీడర్ తారకనాథ్ చేసిన సేవలు మరువరానివని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తారక్ నాథ్ 21వ వర్ధంతి ను పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో 100 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి పోతుకుంట ఆర్ బి ఓ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరమును నిర్వహించి 50 మంది రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. 25 సంవత్సరాల కిందట బ్యాంకుకు వారు ఎనలేని సేవలను అందించి, ఎస్బిఐ ఉద్యోగులకు అండగా నిలవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.చట్ట సవరణ చేసి బ్యాంకు షరతులను కూడా అందరికీ అందుబాటులో ఉండే విధంగా చేయడం జరిగిందన్నారు. తారక్ నాథ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఉద్యోగులకు చేసిన సేవలను గుర్తుపెట్టుకోవాలని తెలిపారు.ఆయన చేసిన సేవలను నేడు బ్యాంకు ఉద్యోగులు ప్రశాంతంగా తమ ఉద్యోగాలను నిర్వర్తించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ధర్మవరం రీజినల్ కార్యదర్శులు రాజశేఖర్, చంద్రశేఖర్,గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు ఖాదర్బాషా, ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషించ తగ్గ గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.తొలుత తారక్ నాథ్ కు బ్యాంకు ఉద్యోగులు, రీజనల్ మేనేజర్ శశిధర్ ప్రగాఢ సంతాపమును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, గీత, పట్టణంలోని ఎస్బిఐ బ్రాంచ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంటలో పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకొనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలో అదనపు కూలీలతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే గ్రామాల్లోని వీధులను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఆయా పనులను సర్పంచ్ రత్నమ్మ పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేయకుండా పంచాయతీ ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే వేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తరలు తీసుకుంటామని తెలిపారు.

## గర్భస్థ శిశులింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన సమావేశంబీ ఆర్డీవో మహేష్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన సమావేశమును ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం వారికి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ విషయంలో అందరూ చట్టపరంగా తప్పనిసరిగా ఉండాలని వారు తెలిపారు. అంతేకాకుండా సమాజంలో భ్రూనా హత్యలు లింగ నిర్ధారణ వలన ఆడ శిశువుల జననాల రేటు గణనీయంగా పడిపోతున్నదని తెలిపారు.దీనిని నివారించుటకు ప్రభుత్వం పిసి -పిఎన్డిటి యాక్ట్ 1994 చట్టమును తీసుకొని రావడం జరిగింది అని తెలిపారు.ఈ చట్టం మేరకు లింగ నిర్ధారణ నేరమని, డివిజన్ పరిధిలో లింగ నిర్ధారణ చేసినట్లు ఫిర్యాదులు అందితే,అలా లింగ నిర్ధారణ చేసిన సదరు ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను పై వెంటనే కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని వారు హెచ్చరించడం జరిగింది అని తెలిపారు.ఈ విషయమై ఆకస్మిక తనిఖీలు నిర్వహించవలెనని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వైద్యశాఖ అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం వైద్యులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూడే దినోత్సవం..!

ప్రజాభూమి,చంద్రగిరి:




చంద్రగిరితహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే దినోత్సవాన్ని తహాశీల్దార్ శివరామ సుబ్బయ్యఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రెవిన్యూ అధికారులు,రెవెన్యూ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ శివరామ సుబ్బయ్యమాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ 1786లో జూన్ 20వ తేదీన రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారన్నారు.238 ఏళ్లు తర్వాత ఏపీలో రెవెన్యూడే ఏర్పాటునోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ, అత్యంతకీలకమైనదని,ప్రతి రెవిన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని, విధులు నిర్వహిస్తే, అద్భుత ఫలితాలు ఉంటాయని తహాశీల్దార్ శివరామ సుబ్బయ్య అన్నారు.సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా, తొలుత రెవెన్యూ శాఖ స్పందించి, సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు.రెవెన్యూ శాఖలోప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలు,పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం రెవిన్యూ సర్వీసులో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలో అర్జీలు సమర్పించుకున్న వారికి బర్త్ సర్టిఫికెట్,వన్ బి అడంగల్,డెత్ సర్టిఫికెట్, తదితర సర్టిఫికెట్లను ప్రజలకు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ఎస్. దివాకర్,తో పాటురెవెన్యూ అధికారులు, వీఆర్వోలు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ యోగా డేను జయప్రదం చేయండి : బీజేపీ నేత డా. ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్ని సచివాలయాలలో పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని,ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్నిఅలవరచుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్బంగా యోగా యొక్క ఆవశ్యకతను ప్రపంచానికి తెలియజేయడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తున్నారని.. ఈ సందర్భంగా విశాఖలో నిర్వహించతలపెట్టిన కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. యోగా అనేది మన పురాతన భారతీయ సంప్రదాయానికి అద్దం పట్టే జీవనశైలి అన్నారు. ముఖ్యంగా నేటి వేగవంతమైన జీవనశైలిలో యోగా అవసరమైపోయిందని తెలిపారు. కాగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు యోగాకు కేటాయించాలని సూచించారు.. పిల్లల నుండి వృద్ధుల వరకు, ఉద్యోగులు నుండి గృహిణుల వరకు.. అందరూ యోగా ద్వారా తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని డాక్టర్ ఏలూరి ప్రజలకు సూచించారు

## కొట్టాల పి హెచ్ సి ఆధ్వర్యంలో 'మలేరియా మాసోత్సవం-ఫ్రైడే డ్రై డే..!

ప్రజాభూమి,చంద్రగిరి:





చంద్రగిరి మండల పరిధిలోని కొట్టాలపీహెచ్ సి ఆధ్వర్యంలో ఐతేపల్లి గ్రామపంచాయతీలోజిల్లా మలేరియా అధికారిడాక్టర్ జి.కే.రూప్ కుమార్ ఆకస్మిక తనిఖీనిర్వహించారు.ఈ సందర్భంగా ఐతే పల్లిమండల ప్రజా పరిషత్ స్కూల్ మరియు ఐతే పల్లిగ్రామంలో ఇంటింటా లార్వా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిడాక్టర్ రూప్ కుమార్ మాట్లాడుతూ ఇకపై ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రై డేనిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా కొట్టాల పి.హెచ్.సిపరిధిలో ఐతే పల్లి లో మండల ప్రజా పరిషత్ స్కూల్ దగ్గరపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రై డే,లో భాగంగాపరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామలలో నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని,పంచాయతీ సెక్రటరీ కి తెలిపినారు.గ్రామాలలో మురికి నీరు నిల్వ ఉంచితేదోమల ద్వారా మలేరియా, డెంగీ, చికెన్ గున్య, బోధకాలు, మెదడు వాపువచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.పైప్ లైన్ ద్వారావచ్చేవాటర్ శాంపిల్ తరచుగాపరీక్ష చేయాలనీ, హెల్త్ అసిస్టెంట్ కుతెలిపారు.ఈ కార్యక్రమం లోఎస్ యుఓ యు. శివయ్య,తిరుపతి ఎంపి హెచ్ఈఓ ఎస్.సూరాజుదిన్ ,కొట్టాలఎంపిహెచ్ఈఓ సి.ఈశ్వరయ్యతో పాటుటి. చింతామణి, జి.వెంకటేష్, ఆర్.మునికుమారి, ఎం.గంగయ్య, ఎన్.లక్ష్మిదేవి,యశోద,సుమతి,ఆశ,సుజాత ఐతే పల్లిప్రధానో పాధ్యాయులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677